నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-కేతపల్లి



ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఎంపీడీవో లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో చనిపోయినటువంటి కూలీలకు 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని 200 రోజులు పని దినాళాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌవుగోని నాగయ్య, బొజ్జ హరిప్రసాద్, బట్టు శ్రీను పాల్గొన్నారు.

15 న బీసీల రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 న హైదరాబాద్ కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో బీసీల మహాసభ నిర్వహించనునట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే అన్ని రాజకీయ పార్టీలకు బీసీలపై ఇక్కడ లేని ప్రేమ చూపిస్తున్నారని కానీ సీటు మాత్రం కేటాయించడం లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ఇచ్చే హామీలను వాళ్ళ ఎన్నికల మేనిఫెస్టివల్లో చేర్చాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్ధిని కూడా ప్రకటించాలని అన్నారు ఈ నెల 15న ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి బీసీలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలగానివెంకటేష్‌గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, రాయించు నరసింహ, చిలకల మురళి, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

• జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిలో భాగంగా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల అధికారులు తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేశారు. దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద, నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అడవిదేవులపల్లి తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు. మండలంలో పోలింగ్


అడవిదేవులపల్లి

బూత్‌ల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్‌డీఓ చెన్నయ్య, డీఎస్పీ పీ.వెంకటగిరి తదితరులు ఉన్నారు.

సరిహద్దుల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

దామరచర్ల : ఎన్నికల నియమావళిలో భాగంగా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను శుక్రవారం తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద, నగదు, మద్యం తరలించకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్‌డీఓ చెన్నయ్య, డీఎస్పీ పీ.వెంకటగిరి తదితరులు ఉన్నారు.

జిల్లాలో టీబీ టెస్టు చేయాలి


నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ కలెక్టరేట్ : జిల్లాలో టీబీ టెస్టు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ డాక్టర్లను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో కూలీల అడ్డాకు సంబంధించిన లేబర్ అడ్డా లోని కార్మికులకు, హమాలి వర్కర్లకు, తదితరులకు టీబీ టెస్టులు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో డెలివరీల కోసం డాక్టర్లు ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఆసుపత్రుల నిర్వహణలో భాగంగా రిపేర్లు ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు . వెనుకబడిన పిహెచ్సి డాక్టర్లు పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని అవసరమైతే స్థానిక సిడిపిఓ, ఎంపీడీవోల సహకారం తీసుకోవాలన్నారు. డెంగ్యూ టెస్టులు, ఫీవర్ టెస్టులు విధిగా అన్ని ఆసుపత్రిలో నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యము, దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అందులో భాగంగా పిహెచ్సి డాక్టర్లు, సిడిపిఓలు, అంగన్వాడీల ద్వారా వారిని గుర్తించాలన్నారు. నడవలేని స్థితిలో మంచం నుండి లేవలేనివారు అదేవిధంగా కోవిడ్ పేషెంట్లుగా గుర్తించిన వారికి ఎన్నికల అధికారులు ఫామ్ 12(డి) అందజేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొండల్ రావు, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని తెప్పల మడుగు గ్రామానికి చెందిన పల్లెబోయిన శంకర్ గత కొద్ది రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకొని శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్, స్థానిక సర్పంచ్ పల్లెబోయిన లక్ష్మమ్మ, మండల యూత్ అధ్యక్షుడు మెండే సైదులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తరి పెద్దులు, మండల నాయకుడు నడ్డి సత్యం, జానపాటి లక్ష్మయ్య, గంగరాజు, కట్టెబోయిన రామలింగయ్య, నరందాసు అంజయ్య, ఆరూరి కొండల్, విరబోయిన నాగయ్య హన్మంత్, తదితరులు పాల్గొన్నారు.

'రుణ మాఫీ వడ్డీకి కూడా సరిపోలేదు'

నవతెలంగాణ-అడవదేవులపల్లి

రైతులకు ఇచ్చిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రవినాయక్, బొచ్చు కోటిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకం నతనడకన కొనసాగుతుందని, కేవలం 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని తెలిపారు. వారి వడ్డీలు, అప్పులు తీర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం పథకాలు డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు,బీసీ బంధువులు తదితర సంక్షేమ పథకాలు ఊరుకో కోడి ఇంటికో ఈక వలె ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జటంగి సైదులు, సైదా నాయక్, రాంబాబు హనుమంతు, సర్వయ్య, లలితమ్మ, రంగానాయక్, వెంకట నర్సి, కోటినాయక్, కుమారి, నాగరాజు, పిచ్చయ్య, అచ్చాయ్య, వెంకటయ్య, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేయడమే అమరవీరులకు నిజమైన నివాళి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎర్రజెండా మరింత ఎరుపెక్కే విధంగా ప్రజల సమస్యలు తీసుకొని పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించి ప్రజల కోసం పనిచేయడమే అమరవీరులకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) మిర్యాలగూడ మండల కార్యదర్శి రవి నాయక్ పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడా అనంత రాములు 14వ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పిల్లోట్ల సైదులు, బాబునాయక్, గూడా నాగేంద్రప్రసాద్, పట్టేం రామచంద్రయ్య, పట్టేటి వెంకటయ్య, అంజయ్య, బాచిపోయిన పాపయ్య, బాచిపోయిన గురువయ్య, ఇమామ్, మట్టయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా బాలకృష్ణ

నవతెలంగాణ-హాలియా



రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా హాలియా, నిడమనూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని దివ్యశ్రీ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ అయిన పేలపూడి బాలకృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంపా నాగేందర్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణను నియమిస్తున్నట్లు ప్రకటించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని మిల్లర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్, జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మిల్లర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణను రాష్ట్ర బాధ్యులు కర్నాటి రమేష్, రేపాల మధుసూదన్, జిల్లా బాధ్యులు చిట్టిపోలు యాదగిరి, సోమ నరసయ్య, నాగభూషణం, గౌరు శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, మహేందర్, సూర్యనారాయణ, హనుమంతు, కేశవరెడ్డి, వెంకన్న, శ్రావణ్ కుమార్, వెంకటరమణ చౌదరి, సంతోష్‌రెడ్డి, నారాయణ, ఇంద్రారెడ్డి ,విశ్వనాథం, ఈదయ్య ,బుచ్చయ్య సంతోష్ తదితరులు అభినందించారు.

అరుణ కుమారికి డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రసాయన శాస్త్రంలో అరుణ కుమారికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. శుక్రవారం యూనివర్సిటీ ఉపకులపతి చోల్లేటి వేణుగోపాల్‌రెడ్డికి అరుణ కుమారి పరిశోధన చేసిన పత్రాలు సమర్పించారు. ఎంజీయూ రసాయన శాస్త్ర అధ్యాపకురాలు సహ-ఆచార్యలు ఎం. వసంత పర్యవేక్షణలో "గ్రీన్ సింథసిస్ ఆఫ్ మెటల్ నానో పార్టికల్స్ అండ్ దేర్ అప్లికేషన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ రెమిడీయేషన్ " అనే అంశంపై పరిశోధించి పరిశోధనను సమర్పించినందుకుగాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. వృక్ష ఆధారిత నానో పార్టికల్ తయారీ వల్ల పర్యావరణానికి గణనీయమైన మేలు ఒనగూడుతుందని, తయారీ రంగానికి ఈ పరిశోధన ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి పర్యావరణానికి హితమైన మరిన్ని పరిశోధనలు అవసరం అన్నారు. అరుణకుమారి ప్రస్తుతం హైదరాబాదులోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

• సీహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 ప్రభుత్వ శాఖలలో సుమారు 1,40,000 మంది కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్నాంన్నారు. ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం అమలు కావడంలేదని దీనితో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అర్ధాకలితో అలమటించాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అనేక శాఖలలో రెన్యువల్ చేయకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని అన్నారు. గత పిఆర్సి జీవో 60 విడుదలై రెండు సంవత్సరాలు దాటిన అమలుకు నోచుకోలేదన్నారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న కనీస వేతనం పర్మినెంట్ లేదని అన్నారు. 2023 జూలై నుంచి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులలాగే వీరికి ఐ ఆర్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగియగానే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ సత్యనారాయణ, జిల్లా ఎండీ. అస్రత్ హైమద్, రమావత్ నరీనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు

• అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జీబీ. వెంకటేశం

• అవినీతి ఆరోపణలపై గురుకులంలో విచారణ చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అక్రమాలకు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని గురుకులాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ (అకాడమిక్)జీబీ. వెంకటేశం అన్నారు. శుక్రవారం గురుకుల సీటు కోసం లంచం డిమాండ్ చేసిందన్న అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టేందుకు నల్లగొండ ఆర్‌సీఓ లక్ష్మయ్యతో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు వచ్చారు. అడిదేలిపల్లి మండలం మొలకచర్ల గ్రామానికి చెందిన కరెంటోత్ స్వామి కుమార్తె అక్షర గురుకులంలో ఐదవ తరగతిలో చేరేందుకు ఎంట్రన్స్ పరీక్ష రాయగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. కానీ దూరం ఎక్కువగా ఉండటంతో మిర్యాలగూడ గిరిజన బాలికల గురుకులంలో బదిలీపై సీటు ఇవ్వాలంటూ బాలిక తండ్రి స్వామి దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ సీటు ఇవ్వాలంటే ప్రిన్సిపాల్ కు 35వేలు లంచంగా ఇస్తేనే, సీటు వస్తుందంటూ మ్యాథ్స్ టీచర్ పుష్ప మధ్యవర్తిగా డిమాండ్ చేయడంతో సదరు



బాధితుడు స్వామి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై పత్రికల్లో కథనాలు వెలువడంతో గురుకులాల రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాల మేరకు శుక్రవారం గురుకులంలో విచారణ చేపట్టారు. బాధితుడు స్వామి నుండి రాతపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గతంలో ఇలాంటి అక్రమాలు ఏమైనా జరిగాయ అనే విషయంపై ఆరా తీశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్ శారద, మ్యాథ్స్ టీచర్ పుష్పలను విచారించారు. వారి నుండి సంజాయిషీ పత్రాలు తీసుకున్నారు. విచారణలో సేకరించి అంశాలన్నిటిని నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. విచారణలో తప్పులు తేలినట్లయితే శాఖా పరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

తనిఖీలు ముమ్మరం చేస్తున్నాం

• ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరుగుటకు జిల్లా పోలీస్ జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపడుతున్నారని, ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, డబ్బు సరఫరా కాకుండా నిరంతరం నిఘా పెడుతూ డైనమిక్ చెకింగ్ నిర్వహిస్తున్నామని ఎస్పీ అపూర్వరావు తెలిపారు. శుక్రవారం మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి జంక్షన్ వద్ద స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పరిశీలించిన అనంతరం మర్రిగూడ పోలీస్ స్టేషన్ సందర్శించి ఆమె విలేకరులతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రాలలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేటట్టు కృషి చేయాలన్నారు. ముఖ్యమైన జంక్షన్లు, చెక్ పోస్టుల వద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ వాహనాల తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని అధికారులకు సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రెండు కోట్ల 30 లక్షల నగదు, 17 కోట్ల విలువ గల లిక్కర్, 12 లక్షల విలువ గల గంజాయి, 12 లక్షల విలువ గల సిల్వర్ గోల్డ్ ను ఈ నెల 6 నుండి స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని వెల్లడించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద 24/7 నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ కే. రంగారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో వానాకాలంలో సాగైన వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్‌లో వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 213 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అందులో ఐకెపి ద్వారా 91, పిఎసిఎస్‌ల ద్వారా 116, వ్యవసాయశాఖ ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 26 ద్వారా విధివిధానాల రూపొందించినందున, ఆయా నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. గ్రేడ్ ఏ ధాన్యానికి 2203 రూపాయలు, కామన్ గ్రేడ్ కు 2183 రూపాయలు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో 20 నుండి 30 టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు తెచ్చే ధాన్యాన్ని భూమిపై ప్లాస్టిక్ కవర్లు పరిచి దానిపై వడ్లను కుప్పలుగా పోయించాలన్నారు. అవసరమైన వేయింగ్, మాయిశ్చరైజ్ మిషన్లను మార్కెటింగ్ అధికారులు వెంటనే సమకూర్చాలన్నారు. అంతేగాక ట్యాబ్ లను కూడా అందించి కొనుగోలు కేంద్రాలను ట్యాగింగ్ చేయాలన్నారు. ఓడ్లను పూర్తిగా మాయిశ్చరైజ్ వచ్చినాకనే తూకం వేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పనలో భాగంగా తడకలు, తాటాకులతో ఎండ నుండి వాన నుండి రక్షణగా తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేగాక మహిలా రైతుల కోసం తాత్కాలిక టాయిలెట్లను తడకలు లేదా తాటకులతో ఏర్పాటు చేయాలన్నారు. హమాలీల కొరత లేకుండా ముందే వారితో మాట్లాడాలన్నారు. ఓడ్లను కాంటా వేసాక విధిగా రైతులకు రసీదులు అందజేయాలన్నారు. జిల్లా కేంద్రంలో త్వరలోనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ డిఎం నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, డి సి ఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ కాలిందిని, మార్కెటింగ్ ఆఫీసర్, ఆర్డీవో, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం)మాత్రమే

• జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దేశంలో పేద ప్రజల సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) ఒకటి మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. శుక్రవారం కనగల్లు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మత ఉన్మాద బీజేపీ వలన ఈ దేశంలో అశాంతి నెలకొన్నదని, ప్రజలపై బారాలు మోపి ప్రజల నడ్డి విరిసిందన్నారు. నిరుద్యోగం పెంచి పోషించిందని దేశ సంపద పెట్టుబడిదారులకు దోపిడీ చేసి పెట్టిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, ప్రజా వ్యతిరేక



విధానాలు అవలంబిస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలు ఊదరగొట్టి తీరా ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల పక్షాన నిలబడుతున్నది సీపీఐ(ఎం) అని ఎన్నికలలో ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, సుల్తానా, మారయ్య, ముత్యాలు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్, టీచర్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సీట్లు అమ్ముకుంటున్న ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విచారణకు వచ్చిన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తుంగతుర్తి నుంచి మిర్యాలగూడ కు సీటు బదిలీ చేసినందుకు డబ్బులు డిమాండ్ చేసిన ప్రిన్సిపల్ శారదా మ్యాథమెటిక్స్ టీచర్ పుష్పలను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆర్‌సీఓ అండదండలతోనే అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే సమగ్ర



విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆధారాలు కూడా జతపరిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్‌నాయక్, కుర్ర సైదానాయక్, వీరన్న, కనుక, శ్రీకాంత్, మహేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

కోటిన్నరకుపైగా నగదు పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎన్నికల కోడ్ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో కోటిన్నరకుపైగా నగదును పోలీసులు పట్టుకున్న సంఘటన కొండమల్లేపల్లిలో చోటు చేసుకుంది. సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సై వీరబాబులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం హైదరాబాద్ బియన్.రెడ్డికి చెందిన కర్ణ కంటి వెంకట్ నారాయణ, మార్కొండ శ్రీనివాస్‌రావు, కొండమల్లేపల్లి పట్టణంలోని ఎస్బీఐ బ్యాంక్ నుండి ఒక కోటి 50 లక్షల రూపాయలను నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనంపైన చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామ సమీపాన ఉన్న శ్రీ వెంకటేశ్వర కాటన్ మిల్లుకు నగదును తీసుకు వెళ్తుండగా కొండమల్లేపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద ఫ్లయింగ్ స్కా


కొండమల్లేపల్లి

డ్ సిబ్బంది పోలీసుల తనిఖీల్లో నగదును పట్టుకున్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు సమక్షంలో నగదును సీజ్ చేశారు. అదేవిధంగా పెళ్లిపాకల గ్రామానికి చెందిన పేర్ల హైమావతి బ్యాంకులో గోల్డ్ లోన్ డబ్బులు రూ.94,500 తీసుకొని తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనం పైన హైదరాబాద్‌కు వెళ్తుండగా తనిఖీల్లో డబ్బులు పట్టుకొని సీజ్ చేశారు. అదేవిధంగా మరో వ్యక్తి వద్ద నుంచి 84,500 పట్టుకొని ఆధారాలు లేక పోవడంతో డబ్బులను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్టి టీం ఇన్చార్జి ఎంపీఓ వెంకన్న, ఎమ్మార్వో దివ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.90 వేలు సీజ్

చింతపల్లి : చింతపల్లి మండలంలోని మాల్ చెక్పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాలో తనిఖీలో భాగంగా మాడుగులకు చెందిన ఎరుకల వెంకటేష్ అనే వ్యక్తి నుండి రూ.90 వేలు సీజ్ చేసినట్టు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు. చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలక్షన్ నియమ నిబంధన మేరకు ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎస్పీ ఆదేశాల మేరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ గ్రామాలలో ఎవరైనా అనుమానితులుగా కనబడ్డ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచార ఇవ్వాలని కోరారు.

రూ.2 లక్షలు పట్టివేత

మునుగోడు : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం చౌటుప్పల్ రోడ్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. పట్టుపడ్డ నగదుకు ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో ఆ రూపాయలను స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ను దృష్టిలో ఉంచుకొని వాహదారులు ఎలాంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదును తో ప్రయాణం చేయకూడదని తెలిపారు.

ఎన్‌ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ, జీఆర్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు గడ్డం పల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులిచర్ల నుంచి పవద్దవూర వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దవూర మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాలి సైదిరెడ్డి మాట్లాడుతూ జీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మందికీ చేయూత నిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సర్పంచులు సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, బాణవత్ శంకర్ నాయక్, పెద్దవూర ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, జిల్లా నాయకులు నరేష్, రవినాయక్ అభిమానులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ యాజమాన్యం శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.400 మందికి పైగా పరిసర గ్రామాల ప్రజలు శిబిరానికి వచ్చి వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.రివర్ హాస్పిటల్ వైద్య బృందం ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, యాజమాన్యం సమక్షంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రాథమిక చికిత్సలో భాగంగా యజమాన్యం ఉచిత మందులను అందజేశారు.చర్మ సంబంధిత, గుండె జబ్బులకు, న్యూరాలజీ తదితర పరీక్షలను ప్రజలు చేయించుకున్నారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు శిబిరాన్ని ఉద్దేశించి ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



సూర్యాపేట ఎస్పీగా బీకే.రాహుల్‌హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా నూతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా బీకే రాహుల్‌హెగ్డే నియమింపబడ్డారు.ఎన్నికల కమిషన్ చేపట్టిన బదిలీలలో భాగంగా రెండేండ్లుగా సూర్యాపేట ఎస్పీగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ బదిలీ కావడంతో శుక్రవారం వరకు అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు ఇన్‌చార్జి ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా రాహుల్‌హెగ్డేను సూర్యాపేట ఎస్పీగా బదిలీ చేశారు.2014 ఐపీఎస్ బ్యాచ్ చెందిన రాహుల్‌హెగ్డే కర్నాటకు చెందిన వారు. ఆర్‌వీ కళాశాల నుంచి ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బీటెక్ చేశారు.కోచింగ్ లేకుండానే ఐపీఎస్‌గా సెలెక్ట్ అయిన ప్రతిభా వంతుడుగా రాహుల్‌హెగ్డేను చెపుతుంటారు. మొదటగా 2015 లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన 2018 లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు ఐదేండ్ల ఎనిమిది నెలల పాటు నిర్వర్తించారు.అనంతరం ఆయన హైదరాబాద్‌లో ట్రాఫిక్ విభాగంలో డిప్యూటీ కమిషనర్‌గా ఫిబ్రవరి 2023 నుంచి పనిచేశారు.ఇప్పుడు సూర్యాపేట జిల్లాకు ఎస్పీగా ఎంపికయ్యారు.

టీఎస్‌పీఎస్‌సీ ప్రస్తుత బోర్డు చైర్మెన్‌తో సహా సభ్యులను తొలగించాలి

- **అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో 14న రాస్తారోకో**

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌పీఎస్‌సీ ప్రస్తుత బోర్డు చైర్మెన్‌తో సహా సభ్యులను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ దగ్గర జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్‌కుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సీపీఐ నాయకులు ప్రభాకర్, ప్రజాఫ్రంట్ జిల్లా నాయకులు కరీం, ప్రజాపంథా జిల్లా నాయకులు రామోజీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో వారు మాట్లాడారు.టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షా ఫలితాల లీకేజీ,అమ్మకం వ్యవహారాలతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పరీక్షను రాష్ట్ర హైకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు.16 పరీక్షాపత్రాలు లీక్ కావడమే కాకుండా వాటిని అమ్ముకున్నారని విమర్శించారు.కమిషన్ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను



నియమించాలని, కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని కోరారు. డీఎస్సీ పోస్టుల సంఖ్యను సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13,500 కు పెంచాలని(బ్యాక్ లాక్ పోస్టులు కాకుండా అదనంగా) డిమాండ్ చేశారు. పరీక్షల రద్దుకు కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు రూ.3 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ,సీపీఐ(ఎం), తెలంగాణ జన సమితి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్‌ప్రజాపంథా, బీఎస్పీ, ఇతర వామపక్షాలను కలుపుకొని అక్టోబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉదయం 10:30 నుండి 12: 30 వరకు రాస్తారోకో చేపట్టాలని అఖిలపక్ష పార్టీలు రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకున్నాయని వెల్లడించారు.అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ దగ్గర ఉదయం 10 గంటలకు రాస్తారోకో ప్రారంభం అవుతుందన్నారు.ఈ రాస్తారోకోలో నిరుద్యోగ యువత, ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో,ఆయురారోగ్యాలతోఉండాలని దసరా పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు.



బతుకమ్మ చెరువు, స్థలం పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

దసరా బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శనివారం జరిగే ఎంగిలిపూల బతుకమ్మ కోసం స్థలాన్ని చదును చేసి మహిళలు బతుకమ్మ ఆడడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.స్థానిక చెరువు వద్ద మహిళల బతుకమ్మను నిమజ్జనం చేయడం కోసం మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేశామని చెప్పారు.



'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని గురుకుల పాఠశాలల సొసైటీ అడిషనల్ సెక్రెటరీ హనుమంతనాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరుగుతున్న 9వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు .ఈ మేరకు క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనపరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని సూచించారు.క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ ,ప్రిన్సిపాల్ శ్యామలత, పిడి యాకయ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల ఉగ్రనర్సింహాస్వామిని దర్శించుకున్న ప్రవీణ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలోని శ్రీ బాల ఉగ్రనర్సింహాస్వామిని బీజేపీ నాయకులు చికోటి ప్రవీణ్‌కుమార్ దర్శించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చికోటి ప్రవీణ్‌కు శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసిన ఎన్నికల ఇన్‌చార్జి విజయసింహారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్నికల వ్యూహంపై చర్చించినట్టు తెలిసింది.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ కడియం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుబాంధవుడు ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

సాగర్ ఎడమకాల్వ నీటి విడుదలకు అహర్నిశలు కృషిచేసి కీలక దశలో రైతులకు సహాయం చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి రైతు బాంధవుడు అని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి అన్నారు.శుక్రవారం ఆయన గరిడేపల్లిలో మాట్లా డుతూ కీలక దశలో వర్షాలు లేక బోర్లు రాక, పొలాలు ఎండిపోతున్న సమయంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అధికారుల దృష్టికి రైతుల సమస్యలను విన్నవించి ఎడమకాలువ నీటిని విడుదలకు కృషిచేశారన్నారు.హుజూర్‌నగర్ ప్రాంత అభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకు ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారని తెలిపారు. నిత్యం రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి మరోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకటరెడ్డి, నల్లపాటి భాస్కర్, బానోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ సాధించడం తథ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న మండలకేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో జరిగే బూత్ ఇన్‌చార్జిలు 100 ఓట్ల ఇన్‌చార్జిల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 29న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,కటకం వెంకటేశ్వర్లు, దొంగరి శ్రీనివాస్, గుండగాని దుర్గయ్య ,గోపగాని రమేష్ గౌడ్,పులుసు వెంకటనారాయణ, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బోర నరేష్ పాల్గొన్నారు.

స్వామినాథన్ సేవలు చరస్మరణీయం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రిటైర్ ఎంప్లాయీస్ యూనియన్ భవనంలో డాక్టర్ స్వామినాథన్ సంస్మరణ సభ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కొప్పుజు సూర్యనారాయణ, వెంకట్‌రెడ్డి ,పోటు లక్ష్మయ్య, జక్కుల మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మరైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, సాగర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు, ఎల్లావుల రాముడు, విద్యాసాగర్, భిక్ష నాయక్, సీపీఐ(ఎం) నాయకులు బ్రహ్మం, చిన్నం వీరమల్లు, చింతకుంట్ల వీరయ్య, రేపాకుల మురళి, కాకి అజయ్, బంటు సైదులు, పాశం రామరాజు, నూకల చంద్రం, పి వాసుదేవరావు, జక్కుల రమేశ్, అంకతి అప్పయ్య,గిన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి,చక్రాల వెంకటేశ్వర్లు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తోగిటి మురళి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన స్వర్ణకారుడు కిరణ్ కుమార్ తన ఇంటి నుండి షాప్‌కు వెళ్తుండగా పది తులాల బంగారం, 15 కిలోల వెండి, రూ.74,500 నగదు స్థానిక పోలీసుల సహకారంతో ఎలక్షన్ టీమ్ స్వాధీన పరుచుకోవడం జరిగిన విషయంపై అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు.ఎన్నికల వేళ రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులకు జరుగుతున్న ఇబ్బందుల గురించి వివరించామని తెలిపారు. రికవరీ విషయంపై పోలీస్ అధికారులతో కలిసి చర్చించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర స్వర్ణకార సంఘ గౌరవ సలహాదారు నారాయణదాసు రామాచారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తంగళ్ళపల్లి మధు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు ఆకవరం పరిపూర్ణాచారి, ప్రధాన కార్యదర్శి



నారాయణదాసు నర్సింహాచారి, తిరుమలగిరి మండల అధ్యక్షులు మారోజు ఈశ్వరాచారి, గౌరవఅధ్యక్షులు చొల్లేటినర్సింహాచారి, తిరుమలగిరి మండల ప్రధానకార్యదర్శి పోలోజు విజయకుమార్, తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు కందుకూరి కాంతయ్యాచారి, తిరుమలగిరి మండల మాజీ అధ్యక్షులు తల్లోజు శ్రీనివాసచారి,కిరణ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టి తీసుకురాగా, రోడ్లు అండ్ భవన నిర్మాణ శాఖ వారు రోడ్ వెంట కొలతలు పెట్టకపోగా హరితహారంలో నాటిన మొక్కలు, విద్యుత్ వైర్లకు, రైతులకు అడ్డువస్తున్నాయని, వాటిని తొలగిస్తున్నారని సర్పంచులు ఎల్లాచారి, రవీందర్ తెలిపారు. మంగల్‌తండాలో విద్యుత్ సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని సర్పంచ్‌నాగరాజు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దుబ్బతండా గ్రామ పంచాయతీకి రేషన్ షాపు ఇవ్వాలని సర్పంచ్ రవీందర్ కోరారు. ప్రస్తుతం వైరల్ ఫీవర్ వస్తున్నందున వాటికి సంబంధించిన పరీక్షలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉచితంగా చేస్తున్నామని స్టాఫ్ నర్స్ మహబూబ్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సీహెచ్ కృష్ణయ్య, ఎంపీడీవో మల్సూర్‌నాయక్, ఎంపీఓ సంజీవయ్య, ఏఓ దివ్య, ఎంఈఓ ధారాసింగ్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన సుమారు 30 మంది కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు.పార్టీలో చేరిన వారికి సముచితమైన స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కంచరి రామ్మూర్తి,చిత్తలూరి విజయ్, జలగం వెంకటేశ్, నల్లగంటి శ్రీను, చిత్తలూరి సతీష్,గణేష్, తోడుసు ప్రవీణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిల్లాకమిటీ సభ్యులు పొదిల రమేష్‌గౌడ్,ఉపసర్పంచ్ మల్లెపాక కృష్ణ,వార్డ్ సభ్యులు చిత్తలూరి వెంకన్న, నల్లగంటి మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరు వెంకటేశ్వర్లు,రెడ్డబోయిన గణేశ్,తోడుసు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఐదేండ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చాల్సిన బాధ్యత ప్రజలదే

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రతి ఐదేండ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చి వేరొకరికి అవకాశం కల్పిస్తే, పాలన బాగుంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అభిప్రాయపడ్డారు.శుక్రవారం నేరేడుచర్ల మండలం బోడలదిన్నె గ్రామంలో ఆ పార్టీ శాఖ సమావేశంలో మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కేరళ,తమిళనాడు రాష్ట్రాలలో అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రతిఐదేండ్లకోసారి ప్రభుత్వాలు మారడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను పాల్గొన్నారు.

బతుకమ్మ శుభాకాంక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

బతుకమ్మ పండుగ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆచార సంప్రదాయ ప్రతీక, మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక. అంటూ పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఇంటిల్లిపాది ఏకమై రంగురంగుల పూలను పేర్చి ఊరువాడ ఒక్కచోట చేరి మన ఆడబిడ్డలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగన్నారు.మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

ఎక్సైజ్ దాడుల్లో 30 లీటర్ల నాటసారా స్వాధీనం

1600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గరిడేపల్లి మండలం పరిధిలో పోలీస్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగాపురం, కపూర్యతండా, లాస్యతండా,కీతవారిగూడెం గ్రామాలలో పోలీస్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించినట్టు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ దాడుల్లో 30 లీటర్ల నాటసారాను స్వాధీనం చేసుకొని 1600 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేశామన్నారు.అదే విధంగా ధరావత్ విజయ్ వాంకుడోత్ గోపలను అరెస్టు చేసినట్టు ఎక్సైల్ టీవీఎస్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.వీరిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కోసం సబ్ జైలుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు వెంకన్న, జగన్,సిబ్బంది నాగయ్య, నాగరాజు, నాగమణి, గరిడేపల్లి ఎస్సై వెంకట్‌రెడ్డి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీ రాఘవేంద్ర'లో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ ముందస్తు సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని సూచించారు. ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. అంతకుముందు విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణంలో బతుకమ్మ పాటల మధ్య ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వైస్‌ప్రిన్సిపాల్ సంగేపాక ప్రభాకర్,అధ్యాపకులు వీరన్న,సురేందర్, సైదులు,శంకం, వేమన తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో రూ.9.90 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-నాగారం

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నాగారం ఎస్ఐ ఎర్ర సైదులుగౌడ్ శుక్రవారం సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా అదే సమయంలో నాగారం ఎక్స్‌రోడ్డు సమీపంలో డి.కొత్తపల్లి ఆవాసం బీమ్లాతండాకు చెందిన ఇద్దరు మహిళలు తమ హ్యాండ్ బ్యాగ్‌లలో నగదు తీసుకెళుతున్నట్లు గుర్తించారు.వారి బ్యాగ్‌లను తనిఖీ చేయగా వారి వద్ద నుంచి రూ.9.90లక్షల నగదును సీజ్ చేసి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్దెల ముత్తయ్యకు అప్పగించారు. ఈ విషయంపై ఆరా తీయగా మహిళాసంఘానికి చెందిన డబ్బులని విచారణలో తేలిందన్నారు.నగదుకు సంబంధించిన ఆధారాలు చూపించి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రజలు రూ.50వేల మించి నగదు ఉండొద్దన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు భద్రతపై ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారణ సూచనలు, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా, సైబర్ నేరాల గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, గుట్కా, గంజాయి వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదగిరి, మురళీధర్‌రెడ్డి, మంజుల, వెంకటనారాయణ, రమేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లిమహా క్షేత్రంలో ఈనెల 12నుండి ప్రారంభమైన పవిత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈపవిత్రోత్సవాలు ఈనెల15 వరకు కొనసాగుతాయి.ఈనందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకేకాలు చేస్తారు. ఈకార్యక్రమంలో అలయానువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, చెన్నూరు విజయ కుమార్, కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్, అర్చకులు శ్రీనివాసచార్యులు,ఫణి భూషణమంగార్యులు, బదరీనాథాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, నేయమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదబీమా ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రూ.లక్ష ప్రమాదబీమా ఎంతో ఉపయోగకరమని ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మెండు సైదిరెడ్డి విద్యుత్ షాక్ తో మరణించగా బాధితుని తల్లి మెండు జయమ్మకు శుక్రవారం లక్ష రూపాయల ప్రమాదబీమా చెక్కును పోచంపల్లి బ్యాంకు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది క్రాంతి, మల్లికార్జున్, కవిత, శృతి, సైదులు, నీరజ్, హిందూ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

జిల్లా నూతన కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

వ్యకాస జాతీయ మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 15వ జాతీయ మహాసభ పాట్నాలో జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద గోడపత్రిక ఆవిష్కరించారు. గ్రామాలు తిరుగుతూ వ్యవసాయ కూలీలు, కార్మికులను సభ్యత్వం సేకరణ చేయాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు చౌడబోయిన, పరశురాములు , చౌడబోయిన. కనకయ్య, పోతు. ప్రవీణ్ , పూలమ్మ జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోలు

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



బయోమెట్రిక్ పద్ధతి ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇందుకోసం గ్రామాలలో రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు ఐకెపి, మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై ఎపిఎంలు, ట్యాబ్ ఆపరేటర్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు, మార్కెటింగ్ రీసోర్స్ పర్సన్లకు, ఐకెపి సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టరు రైతుల నుండి ధాన్యం కొనుగోళ్ళ, కేంద్రాల నిర్వహణపై వివరించారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, తూకం, తేమ యంత్రాలు, టెంట్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, ట్యాబ్ ఎంట్రీకి కావలసిన ఇంటర్నెట్, తదితర వసతులు ఏర్పరచుకున్న తర్వాతనే కేంద్రాలను ప్రారంభించాలని, ముఖ్యంగా హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటీపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోళ్ల చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్ళ పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, వ్యవసాయ అధికారుల సహకారంతో ధాన్యం నాణ్యతపై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతి రోజూ బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్టు సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్సు నిర్వహిస్తామని, ఐకెపి, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, అడిషనల్ డిఆర్డిఎ జోజప్ప, డిపిఎం సునీల్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కుదరని ఏకాభిప్రాయం

కుంభం అనిల్ కుమార్ ఎంపికపై నేటికీ రాని స్పష్టత

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గం అభ్యర్థిపై ఆ పార్టీలో నేటికీ ఏకాభిప్రాయం కుదరలేదు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ పేరు ఎంపికపై నేటికీ స్పష్టత రాలేదు. కుంభంకే టికెట్ అని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న బీసీ నినాదంతో ఆ పార్టీలోని వారు అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మధ్య ఈ టికెట్ పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అధిష్టానం 32 స్థానాల్లో తుది నిర్ణయానికి రాలేదు. వాటిలో భువనగిరి ఉంది. భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే అన్ని మండలాలలో మండల పట్టణ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసింది. బతుకమ్మ చీరల సందర్భంగా మహిళా సంఘాల గ్రూపులకు ఒక్కొక్కరికి బతుకమ్మ చీరతోపాటు రూ.1000 చొప్పున ఆర్చీలతో అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. భువనగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా న్యూట్రల్ పర్సన్స్, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. టికెట్ల కేటాయింపు జాప్యం వల్ల కాంగ్రెస్ గతంలో తుంగతుర్తి టికెట్ ను కోల్పోయింది. ప్రస్తుతం అ జాప్యం జరగకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులు స్థానికులు కోరుతున్నారు. భువనగిరి నియోజకవర్గంలో దళిత బంధు పథకము నిధులు కేటాయించే విషయంలో ఎంపిక జరిగిన ఎవరికీ అందజేయకపోవడంతో దళితులు బిఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్నారు. గృహలక్ష్మి పథకంలో స్థానిక కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కొందరు తమ పేర్లను, బినామీ పేర్లను నమోదు చేసుకోవడం టిఆర్ఎస్కు నష్టం అయ్యే అవకాశం ఉంది. బిఆర్ఎస్ లో బీసీ నాయకుల అసంతృప్తి అధికంగా ఉంది. రాష్ట్రంలోనే భువనగిరి నియోజకవర్గ పోటీ నువ్వా నేనా అనే చందముగా ఉంటాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డబ్బులు ఏరులై పారే అవకాశం ఉంది.

వామపక్షాలు కీలక భూమిక..

భువనగిరి నియోజకవర్గంలో సుమారుగా 15 వేల ఓట్లు వామపక్షాలు కలిగి ఉంటాయి. ఆ ఓట్లే రానున్న ఎన్నికల్లో కీలక భూమిక పోషించనున్నాయి. మధ్యంతర మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాల పాత్ర భువనగిరి నియోజకవర్గంలో మరోసారి తెరపైకి వచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికలలో వామపక్షాలు పోటీపై సరైన స్పష్టత లేకపోవడం చివరి నిమిషంలో అభ్యర్థి నిలబెట్టడంతో వారి యొక్క ఓటు బ్యాంకు చెల్లాచెదురు అయింది. ప్రస్తుతం పార్టీ జాతీయ రాజకీయాల్లో బిజెపి ఆర్ఎస్ఎస్ మనుబాధ భావజాలాన్ని తిప్పి కొట్టడానికి ఈ ఎన్నికలను ఆసరాగా చేసుకుంటున్నాయి. టిఆర్ఎస్ బిజెపితో చేసుకున్న అంతర్గత పొత్తును బట్టబయలు చేయడమే కాకుండా ఆ పార్టీని ఓడించడానికి తనసర్వశక్తులను ఉపయోగించే పరిస్థితి ఉంది.



అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

రాచకొండ సీపీ డీఎస్ చౌహన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ వద్ద పోలీసుల తనిఖీల్లో భాగంగా జరిపిన సోదాల్లో మహారాష్ట్ర పూణే కు చెందిన సందీప్ అనిల్ ఇంద్రేకర్(37),విశాల్ కందు గద్గి(36)ల నుండి 200 కేజీల గంజాయి %వీఎం-14-ఖచీ%-4393 నెంబరు గల హుండై క్రెటా కారులో నిందితులను మహేశ్వరం ఎస్ఓటి,డిసిపి మురళీధర్ ఆధ్వర్యంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర పూణే కు చెందిన సందీప్ అనిల్ ఇంద్రేకర్(37) విశాల్ కందుగద్గి (36) ఇద్దరు బాల్య స్నేహితులు.వృత్తి రీత్యా వ్యాపారం చేసే సందీప్ అనిల్ ఇంద్రేకర్(37) సునాయాసంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో తన స్నేహితుడైన విశాల్ తో కలిసి ఒడిస్సా మల్కనికి చెందిన లక్ష్మణ్ వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేస్తుండేవారు.ఈ క్రమంలో తేది:13 శుక్రవారం ఉదయం అందిన సమాచారంతో పోలీసులు జరిపిన తనిఖీల్లో నిందితులు పట్టుబడ్డారు. వారి నుండి 200 కేజీల గంజాయి, ఖరీదైన కారు రెండు సెల్ ఫోన్లతో పాటు మహారాష్ట్ర పోలీసు వారి టోపీ స్వాధీనం చేసుకున్నారని.విచారణలో రెండు నెలల క్రితం 80 కేజీల గంజాయి అక్రమంగా తరలించినట్టు నిందితులు ఒప్పుకున్నారని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డి.ఎస్ చౌహన్ తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు సోమన్న సమిత డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య సమావేశం మర్రిపల్లి రాజమణి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా దండు శాంతమ్మ అధ్యక్షులుగా మరి పెళ్లి రాజమణి, ప్రధాన కార్యదర్శిగా దిండిగల్ రమణ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ భువనగిరి మండల కమిటీ సభ్యులు ఎం రాములు పాల్గొన్నారు.

రేపు బీసీ విజయభేరి బహిరంగ సభ

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి అసెంబ్లీ సీటును బీసీ వర్గాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ, బీసీ నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హల్ లో నిర్వహించే బీసీ విజయబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఆర్జి ఫంక్షన్ హాల్ లో పంజాలరామాంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. బీసీ బహిరంగ సభకు అనిల్ కుమార్ రెడ్డిని కూడా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిట్టా బాలకృష్ణ రెడ్డి మాట్లాడారు. భువనగిరి సీటు ను కాంగ్రెస్ అధిష్టానం బీసీలకు కేటాయించినట్లయితే తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, ప్రమోద్ కుమార్, పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, అమరేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, తోపాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-ఆలేరు టౌన్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ స్కీమ్, ఆరు పథకాలకు ప్రజల నుండి నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీమ్ పథకం ప్రవేశపెట్టడంతో నియోజకవర్గం లో ఇప్పటివరకు దాదాపు వారం రోజుల్లోనే 5000 మంది పార్టీలో చేరారు అన్నారు. ఎమ్మెల్యేగా ఆలేరు నియోజకవర్గం ప్రజలు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బిడ్డగా ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం. పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ . ఎజాజ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు.బాలరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిగిరి. విద్యాసాగర్, ఏసీఎస్ డైరెక్టర్ కే. సాగర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, ఎండీ జైనుద్దీన్, భీమగాని ప్రభు, సిద్ధులు, రవి, ఎగిడీ యాదగిరి, బీజన భాస్కర్, శ్రీనివాసు, కర్ర అజయ్, పత్ర రమేష్, ఎండి బాబా పాల్గొన్నారు.

సైదాపురంలో 11 మందిపై బైండోవర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సీఐ యం.రమేష్, ఎస్సై రమేష్ లు గురువారం, గ్రామంలోని యువకులతో మీటింగ్ పెట్టినారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గతంలో ఎన్నికల సమయం, దసరా పండుగలలో జరిగిన కేసుల నేపథ్యంలో, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని తాసిల్దార్ వెంకటేశ్వర్లు యాదగిరిగుట్ట సమక్షంలో, శుక్రవారం, 11 మందిని యాదగిరిగుట్ట పోలీసులు బైండోవర్ చేసినారు అని తెలిపారు. అలాగే గ్రామంలో మద్యం అమ్మకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎవరైనా ఇట్టి బైండోవర్ని ఉల్లంఘించినచో చట్టపరంగాచర్యలు తీసుకోకుంటామని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్రీహిందూ పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక శ్రీహిందూ కళాశాలలో విద్యనభ్యసించిన 8 మంది పూర్వ విద్యార్థులు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డా. పనకంటి భాస్కర్ రావు ఉద్యోగాలు సాధించిన పోచబోయిన మహేష్, మహమ్మద్ అమ్జుద్దీన్, ఎండి మీరజ్, దాసరి రజిని వైద్యం సాయి, పనకంటి భువనేశ్వర్, కన్నెబోయిన నరేష్, ఆవనగంటి శివ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, అధ్యాపకులు, వి.శేవేందర్ రావు, గట్టోజు శ్రీనివాస్, నోముల శ్రీనివాస్, మాదవి, రేష్మా, సుజాత, వెంకటేష్, సునిల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-రామన్నపేట



ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నకరేకల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ పోలింగ్ స్టేషన్ బిల్డింగును, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న కొందరు గ్రామస్తులతో మాట్లాడుతూ ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ఎండి రసూల్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





రామన్నపేటలో..

ట్రినిటీ విద్యాసంస్థల్లో..

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు శుక్రవారం పట్టణకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, టీఎస్ ఆర్టీసీ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ, గాంధీ గ్లోబల్ ట్రస్టు సెక్రటరీ యానాల ప్రభాకర్‌రెడ్డి, రాధిక, గిరిధర్‌గౌడ్, కౌన్సిలర్లు కాసర్ల మంజుల, విజయలక్ష్మీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందన పాఠశాలలో.. చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో విద్యార్థినులు శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వరి, కవిత, స్రవంతి పాల్గొన్నారు.

శ్రీహిందూ కళాశాలలో...

రామన్నపేట: శ్రీహిందూ కళాశాలలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థిని, విద్యార్థులు పూలు తీసుకుని వచ్చి బతుకమ్మలు పేర్చి, ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. పనకంటి బాస్కర్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, అధ్యాపకులు వి.దేవేందర్ రావు, నోముల శ్రీనివాస్, లింగస్వామి, గట్టోజు శ్రీనివాస్, మాధవి, రేష్మా, సుజాత, సునీల్, వెంకటేష్ పాల్గన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో..

మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.వి.ఎన్. ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాగృతిలో కళాశాలలో..

భువనగిరి: స్థానిక జాగృతి డిగ్రీ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. బి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం చాలా ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో జీనియస్ స్కూల్ అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు. అనంతరం ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

శ్రీ నవభారత్ కళాశాలలో..

పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పల్లేష్, అద్యాపకులు పద్మ, దేవి, మానస, కల్పిన, స్పందన, సారిక, సాత్విక, ఉ, భావిక ధరణి, పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రాబోయే ఎన్నికల్లో భువనగిరి శాసన సభా అభ్యర్థిత్వానికి వైఎస్సార్ పార్టీ నుండి మండల కేంద్రానికి చెందిన కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు . గతంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వైయస్ ఆర్ పార్టీలో తనదైన శైలిలో కృషిచేసి వై.ఎస్.ఆర్ తెలంగాణ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని, ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కరకాల రమేష్, జినికుంట్ల వెంకటేష్ ,గడ్డం భాస్కర్, అఖిల్ సందీప్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన అదనపు డీసీపీ

నవతెలంగాణ-ఆలేరు టౌను



రానున్న శాసనసభ ఎన్నికలు పురస్కరించుకొని, ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం అడిషనల్ డిసీపీ, రవికుమార్, ఎ సి పి. శివరాం రెడ్డి, తాసిల్దార్ కార్యాలయం, ఇండోర్ స్టేడియంలోని, ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ వద్ద తనిఖీల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి స్థానిక పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ, జి. వెంకట శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన కొసన స్వామి యాదవ్ ఇటీవలనే మరణించగా శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి శ్రీకృష్ణ యాదవ సంఘం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట విరేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, మండల అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్, అలేర్ మండల అధ్యక్షులు రజబోయిన కొండల్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బతక్క అశోక్ యాదవ్,యూత్ మండల అధ్యక్షులు రసాల లింగ స్వామి యాదవ్,యూత్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్,మండల సంయుక్త కార్యదర్శి బినబోయిన నరేష్ యాదవ్,రాజశేఖర్ యాదవ్,మకోల్ శివ యాదవ్,గోగు శ్రీహరి యాదవ్,గోగు సాయి రామ్ యాదవ్ లు పాల్గొన్నారు.

పాక మహేందర్ మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన పాక మహేందర్ యాదవ్ అనారోగ్యంతో మృతిచెందగా, శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిట్ట బాలకృష్ణ రెడ్డి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వాట్సాప్ అడ్మిన్‌లకు హెచ్చరిక

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

2023 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ గ్రూపులలో వివిధ పార్టీలకి చెందిన వ్యక్తుల గురించి, పార్టీల గురించి గాని రెచ్చగొట్టేవిధంగాను, కించపరిచే విధంగాను, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై రాఘవేంద్ర తెలిపారు గ్రూప్ అడ్మిన్లు గ్రూపులలోని సభ్యుల గురించి తెలుసుకొని గ్రూపులోని సభ్యులు రెచ్చ గొట్టే పోస్ట్ లు పెడితే ఆట్టి వ్యక్తి తో పాటు గ్రూప్ అడ్మిన్ పై కేసులు నమోదు చేయబడతాయన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సంధ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్

67వ పాఠశాలల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్బాల్ బాలికల అండర్ 19 విభాగంలో ఆలేరు పట్టణానికి చెందిన, వీఆర్ కాలేజ్ విద్యార్థిని చిట్టిమల్ల సంధ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప శుక్రవారం విలేకరులకు తెలిపారు. నల్గొండలో జరిగిన ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో అమ్మాయి పాల్గొని ప్రతిభను కనబరిచి, ఈనెల 14,15,16 తేదీలలో సదాశివపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థిని సంధ్య గతంలో రెండుసార్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం విశేషం. విద్యార్థినిని అభినందించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఉప్పలి రాజు, అధ్యాపకులు ఎరుకల, పరుషరాములు,సునంద,మానస, మధుసూదన్, భాస్కర్, కమలాకర్, వీరాచారి, ఉప్పాచారి, కృష్ణ ఉన్నారు.

డయాలసిస్ సేవలతో నిరుపేదలకండగా సునీత

నవతెలంగాణ-ఆలేరు టౌన్

డయాలసిస్ సేవలతో యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు ప్రాంత, పరిసర మండలాల గ్రామాల ప్రజలకు ఆలేరు శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అండగా నిలిచి, ఆపద్బాంధవుగా మారారని బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ, వస్పరి శివకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సొంత నిధులు, హైదరాబాదు జైన్ ట్రస్ట్ వారి సహకారంతో ఆలేరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌తో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఒక్కో కుటుంబానికి నెలకు దాదాపు రూ.50 వేలు ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకు 25 వేల డయాలసిస్ సైకిల్స్ నిర్వహించారన్నారు. చికిత్స తరువాత ఇచ్చే ఇంజక్షన్‌లు గతంలో రోగులు భరించేవారని ప్రస్తుతం ఉచితంగా అందజేస్తున్నారన్నారు. వ్యాధి నివారణ కొరకు లక్షల్లో ఖర్చులు తప్పించిన ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వ్యాధిగ్రస్తుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

దొంగతనం చేసిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తాళం వేసి ఉన్న ఇంట్లో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. ఎస్సై రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన హాజిత తమ పొలం వద్ద వున్న ఇంటికి తాళం వేసుకొని తాళం చెవిలను పక్కనే వున్న కిటికి వద్ద పెట్టి పొలం పనులకు వెళ్లగా అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ రెడ్డి ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు తీసి ఇంట్లో వున్న బంగారంను దొంగిలించినట్టు ఫిర్యాదు చేసింది. హాజిత పిరదు మేరకు కేసు నమోదు చేసుకొని శ్రీనివాస్ రెడ్డినీ విచారించి అతని వద్ద దొంగిలించిన బంగారం స్వాదీన పర్చుకొని అతన్ని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆరు గ్యారంటీ హామీల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తోందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ శుక్రవారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దళిత, బీసీ బంధు, గృహలక్ష్మి పేరుతో ఓటు వేయించుకునేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, ఆలేరులో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరేశం, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం సాయి కుమార్ గౌడ్, మధు, మైలారం సురేష్, పాల్గొన్నారు.

భువనగిరి బరిలో టీడీపీ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు కుందార కృష్ణాచారి తెలిపారు. శుక్రవారం భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం ఆ పార్టీ కోఆర్డినేటర్ మండే సంజీవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచారి మాట్లాడారు. అనంతరం ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా కుందార కృష్ణ చారి, కో కన్వీనర్‌గా మన్నే సంజీవరావు, శ్రీనివాస్ గుప్త అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిపి 36 మందితో వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్ బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు నరసింహ వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు నవీన్ పోచంపల్లి టౌన్ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపల్లి రాము భువనగిరి టౌన్ ప్రధాన కార్యదర్శి సైదులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిద్ధగోని ధనంజయ గౌడ్ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రత్నపురం నరసింహ, కొత్తపెల్లి నాగయ్య, మట్ట పాండు గౌడ్, భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు పోచంపల్లి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం కొండ కిందిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నర్సింగ్ నాగయ్య, టంగుటూరి రవి, టంగుతురి శ్రీను, బెజవాడ వెంకన్న, బెజవాడ బుచ్చయ్య, నర్సింగ్ బిక్షమయ్య నర్సింగ్ సైదులు, గరిక వెంకన్న, నర్సింగ్ సతీష్, రాచకొండ సైదులు, బెజవాడ లింగయ్య, పెద్ది నాగులు, పోగుల నాగయ్య, పుట్ట సైదులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బంటు మహేందర్, బొప్పని సురేష్, బొజ్జ అరవింద్, సర్పంచ్ గోలి మంజుల వేణు మాధవ రెడ్డి, ఉప సర్పంచ్ పెరిక ప్రభాకర్ పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మర్రూరు గ్రామానికి చెందిన నిరుపేద చిలుకూరి పవన్ అనారోగ్యంతో బాధపడుతుండగా బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధరరావు పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలందించడంలో బీజీఆర్ ఫౌండేషన్ నిత్యం ముందుంటుందన్నారు, ప్రజాసేవ చేసేందుకే బీజీఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి సతీష్, పుట్ట భాస్కర్, జానయ్య, భీమనపల్లి సైదులు, నాగేష్, యాదయ్య, సంగం చింటూ, నర్సింగ్ ఉపేందర్, శివాజీ, నక్కల నాగరాజ్, మహేష్, పబ్బతి మహేష్, నర్సింగ్ మహేష్, గణేష్, పుట్ట కృష్ణ, సైదులు, నాగార్జున, శ్రీధర్, మురళి పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి

- జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం
- జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు
- జిల్లాలో 152 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించాం
- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలు చేసే క్రమంలో తప్పులు చేయవద్దని నేరేడుచర్లలో అంబేద్కర్ విగ్రహాన్ని పరదాలతో మూసివేశారని సోషల్ మీడియాలో వచ్చిందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. భారతదేశ లెజెండ్స్ మహాత్మాగాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను పరదాలు కప్పవలసిన పనిలేదన్నారు. అక్కడ ఆర్వో, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత అధికారులకు షోకాజు నోటీసులు అందించామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో రాజకీయఒత్తిడికి లోనైతే చాలా సమస్యలు వస్తాయన్నారు. అధికారులు రోజు చేసే ఉద్యోగంలో కాకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్క అధికారి ఎలక్షన్‌లా పుస్తకం చదవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం 24 గంటలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రచారమాధ్యమాలతో పాటు బ్యాంకు ఖాతాలపై ప్రత్యేకనిఘా పెట్టామన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నాలుగు నెలల నుండి జిల్లా యంత్రాంగం ఎన్నికలకు సిద్ధమైందన్నారు. ఓటరు జాబితాల తయారీతో పాటు గతంలో జిల్లాలో 1168 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఓటరు జనాభా ప్రతిపాదికన ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో 1201 పోలింగ్ కేంద్రాలకు పెంచామన్నారు. ఓటరు జాబితాలను ప్రచురించి రాజకీయ పక్షాలకు పోలింగ్‌కేంద్రాలకు పంపిణీ చేశామన్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో జిల్లా స్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైందన్నారు. జిల్లాలో 152 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఇక్కడ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు వనరుల బిలిటీ మ్యాపింగ్ తోపాటు అన్ని రకాల నిఘాలు ఏర్పాటు చేశామన్నారు. 80 సంవత్సరాలు దాటిన, డీజీపీబీలిటీ ఉన్న ఓటర్లు తాము ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు రాలేమని దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల సిబ్బంది ఇంటికి వచ్చి బ్యాలెట్ ద్వారా ఓటేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర సరిహద్దులో అంతరాష్ట్ర చెక్‌పోస్టు ఉన్నందున ఎన్నికలు సజావుగా జరిగేందుకు గట్టి నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం రామపురం ఎక్స్‌రోడ్డు లోని చెక్‌పోస్ట్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణానాయక్, డీఎస్పీ ప్రకాష్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

బుజ్జగింపులు ఫలించేనా..!

- బుజ్జగింపులు ఫలించేనా...!
- కాంగ్రెస్‌లో రెబల్ బెడద తప్పేనా...!!
- జానారెడ్డికి ఫోర్ మెన్ కమిటీ పగ్గాలు
- అసంతృప్తులపై యాక్షన్ షురూ

నవతెలంగాణ- మిర్యాలగూడ

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంపికలో కాంగ్రెస్ అధిష్టానం తర్జనభర్జన పడుతుంది. పోటీ చేసే ఆశావాహుల నుండి దరఖాస్తుల స్వీకరించగా ప్రతి నియోజకవర్గంలోనూ నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. వాటిని సీఈసీ కమిటీ వడపోసి ఒక్కొక్క నియోజకవర్గం నుండి రెండు మూడు పేర్లతో ఏఐసీసీకు జాబితా పంపించారు. ఆ జాబితాను స్క్రీనింగ్ కమిటీ ఢిల్లీలో అన్ని కోణాలలో సుదీర్ఘంగా చర్చించి అంతగా పోటీలేని సీనియర్ నాయకులు ఉన్న నియోజకవర్గంలో ఒక్క పేరుతో జాబితాలో తయారు చేశారు. ప్రధానంగా పోటీ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ఢిల్లీ అధిష్టానం దృష్టి సారించింది. ఎన్నికల నోటిఫికేషన్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ఒకేసారి జాబితా ప్రకటించాలని అధిష్టానం భావించింది. అందులో భాగంగా పోటీ ఉన్న నియోజకవర్గాలలో ఒకరి పేరును ఖరారు చేస్తే మిగిలిన ఆశావాహులు అసంతృప్తి గురయ్యే అవకాశముంది. దీంతో వారు రెబల్‌గా పోటీ చేసి పార్టీకి నష్టం చేసే అవకాశముంది. మరికొందరు పార్టీ ఫిరాయింపు చేసే అవకాశాలు ఉండడంతో దానివల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని భావించారు. అలా జరగకుండా అసంతృప్తులను ముందుగానే బుజ్జగించేందుకు పార్టీ అధిష్టానం సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి అధ్యక్షతన 4 మెన్ కమిటీ నియమించింది. ఆ కమిటీ టికెట్టు ఆశించి భంగపడ్డ వారిని బుజ్జగించి ఐక్యమత్యంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేసేలా వారిని సమయతం చేయనున్నారు.

బుజ్జగింపులు ఫలించేనా..?

సీనియర్ నేత జానారెడ్డికి కీలక బాధ్యతలు కట్టబెట్టింది. కొన్ని సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. టికెట్ కోసం ఆశావహులు ఢిల్లీతో పాటు హైదరాబాద్‌లోని గాంధీభవన్ ముందు ఆందోళనలకు దిగుతున్నారు. దానికి తోడు టికెట్ల విషయమై సీనియర్ల మధ్య కూడా పొరపచ్చాలు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ మరో కీలక నిర్ణయం తీసుకొని



అసెంబ్లీ సీట్ల సర్దుబాటు, అసంతృప్త నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు సీనియర్ నేత జానారెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయన నేతృత్వంలో ఫోర్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది. టికెట్ దక్కని ఆశావహులు, అసంతృప్తి నేతలను బుజ్జగించే బాధ్యతలను హైకమాండ్ ఈ ఫోర్ మెన్ కమిటీకి అప్పగించింది. జానారెడ్డితోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, దీపా దాస్ మున్షి, మీనాక్షి నటరాజన్‌లతో ఈ కమిటీని నియమించింది. ఎన్నికల్లో అభ్యర్థుల ప్రకటన తరువాత అసంతృప్తులను బుజ్జగించే బాధ్యతను ఈ కమిటీ చూసుకుంటుంది. దీంతో అభ్యర్థుల ప్రకటన ముందే జానారెడ్డి ద్వారా అసంతృప్తి చల్లార్చాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రంగంలోకి దిగిన కమిటీ బుజ్జగింపులు ప్రారంభించింది. ఈ కమిటీ వల్ల ఆ పార్టీకి ఏ మేరకు ఫలితాలు వస్తాయో వేచి చూడాలి.

తలనొప్పిగా మారిన ఉమ్మడి జిల్లా

ముందు ఇంట గెలిచి బయట నెగ్గాలి అనే సామెత జానారెడ్డికి ఇప్పుడు సవాలుగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా అసంతృప్తులను బుజ్జగించేందుకు నియమించిన కమిటీలో జానారెడ్డి కి బాధ్యతలు ఇచ్చారు. వేరే జిల్లాల మాట పక్కన పడితే ముందుగా తన సొంత జిల్లా అయిన ఉమ్మడి నల్గొండ జిల్లాలో అసంతృప్తులు బాగానే ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో భువనగిరి, ఆలేరు, మునుగోడు నకిరేకల్ సూర్యాపేట తుంగతుర్తి, మిర్యాలగూడ, దేవరకొండ నియోజవర్గాల్లో ఆశావహుల పోటీ తీవ్రంగా ఉంది. ఈ నియోజకవర్గాల్లోని భువనగిరి, ఆలేరు, నకిరేకల్, మునుగోడు, నియోజవర్గాల్లో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదిపత్యం కొనసాగుతుంది. ఈ నియోజకవర్గాలలో రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన వారు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. మిర్యాలగూడ, దేవరకొండలో జానారెడ్డి ఆధిపత్యం కొనసాగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకుంటున్నారని ప్రచారం ఉంది. సూర్యాపేటలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి టికెట్ ఆశిస్తుండగా రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన పటేల్ రమేష్ రెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తుంగతుర్తిలో రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ గతంలో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. మళ్లీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండగా ఆ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కూడా తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. దేవరకొండలో కూడా జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఈ విషయాలలో జానారెడ్డి నేతృత్వంలో ఉన్న కమిటీ ఏ మేరకు ఫలితాలు సాధిస్తుందో చూడాలి.

రైతుల సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం

- రైతుల పట్ల చిన్నచూపు తగదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములు కలిగిన పేద రైతులకు, రుణమాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వాలన్నారు. అసైన్డ్, ఇనాం భూములకు కలిగిన పేద రైతులకు తిరిగి పంట రుణం ఇవ్వకుండా, బ్యాంకర్లు నిరాకరిస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నేడురుణమాఫీ,రైతు ఖాతాలోజమ చేసిన సందర్భంగా సొంతపట్టా భూములకే తిరిగి పంట రుణాలు ఇస్తున్నారని, అసైన్డ్, ఇనాం భూములు కలిగిన పేద రైతులకు తిరిగి పంట రుణం ఇవ్వకుండా, బ్యాంకర్లు నిరాకరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, పగడాల కాంతయ్య, సాగర్ల మల్లేష్, వీరమల్లు, బొందు అంజయ్య, పగిళ్ల పరమేష్ తదితరులు ఉన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జోష్.. భారీగా చేరికలు

నవతెలంగాణ-తుర్కపల్లి



గత కొన్ని రోజులుగా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జోష్ కొనసాగుతోంది. నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాలు, అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిసిసి మెంబర్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్, గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ తునుకోజు అశోక్, గ్రామ యూత్ నాయకులు, ఉదయ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు కొడపాక రాముడు,వేముల దశరథ, మాజీ టి.ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి నరేష్ , దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ యూత్ అధ్యక్షులు అరే శేఖర్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్ విరితో పాటు 150 మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గూడపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్,జిల్లా జనరల్ సెక్రెటరీ,కోమరి శెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను,దేవురుప్పల మల్లేష్,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవురుప్పుల ఐలయ్య, సెక్రెటరీ గుంటి మల్లేష్, పాలసంగం చైర్మన్ బాలకృష్ణ, వాసుదేవ రెడ్డి, గొప్ప కొండల్ రెడ్డి యువజన నాయకులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కాంగ్రెస్ పార్టీకి కొలనుపాక గ్రామం కంచు కోటగా మారాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాటూరి రవి ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని, కోలనుపాక గ్రామం నుండి సుమారు 150 మంది బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ వారి మద్దతును పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణంలోని బీఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బూత్, వార్డు కమిటీల ఎన్నిక సమావేశానికి ఆయన నకిరేకల్ ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పోటీపడి పని చేశానన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు పకడ్బందీగా ఒక ప్రణాళికతో పని చేయాలని సూచించారు. బడుగు లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కార్యకర్తలే బాస్ అన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో బలమైన నాయకత్వం ఉందని, అభివృద్ధి చేసిన వారికే ఓటు అడిగే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ,వివిధ గ్రామాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి గ్రామంలో,బూత్ స్థాయిలో పనిచేయాలని చలమల్ల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్లను క్షేత్రస్థాయిలో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించాలని ఆయన తెలిపారు. నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు 47 రోజుల సమయం వెచ్చించి పనిచేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,బత్తుల శ్రీహరి,కడగంచి వెంకటేష్,మేకల దేవేందర్ రెడ్డి,అచ్చిరెడ్డి,మండల కార్యవర్గం పన్నాల రాజిరెడ్డి,ఎర్ర విక్రమ్,నిమ్మల నాగరాజు,ఏనుగు రవీందర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాస్ నేత,యాస నర్సిరెడ్డి, ఊదరి నరసింహ,నల్లంకి వెంకటేష్,మాధగోని శేఖర్ గౌడ్,ఢిల్లీ చంద్రకళ,శ్రీనివాస్ నాయక్,కుర్నాల వెంకటేష్,లగోని వెంకటేష్,గుండు వెంకటేష్, గ్రామాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

50 రోజులు నా కోసం కష్టపడండి.. 60 నెలలు మీకోసం పనిచేస్తా..

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



నా గెలుపు కోసం 50 రోజులు కష్టపడితే.. 60 నెలలు నీకు సేవ చేసేందుకు మీకోసం పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 9 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసినప్పుడే ప్రజలలో మనకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త వంద మందికి సమానంగా కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఊకోండి ఎంపీటీసీ పోలగొని విజయలక్ష్మి సైదులుగౌడ్, మండల్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, రావి గూడెం ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, వార్డు నెంబర్ సంపంగి నరసింహ, మండల నాయకులు కొమ్ము మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నియోజకవర్గ పరిధిలో నాలుగున్నరేండ్లుగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివిధపార్టీల నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ జిల్లేపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు వైఎస్ఆర్‌టీ కార్యకర్తలను బీఆర్ఎస్ లో చేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి రవీందర్‌రెడ్డి,మర్రి యశోధారెడ్డి, నిర్మల, వెంకటమ్మ, ఎస్.కవిత, అశోక్,గూడెం మహేష్ పాల్గొన్నారు.





వాహనాలు తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా శుక్రవారం తిరుమలగిరి ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సూర్యాపేట- జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశామని చెప్పారు. అక్రమంగా నగదు, మద్యం, బంగారు నగలను ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. అందుకు సంబంధిత ఆధారాలు లేకుండా తరలించవద్దని కోరారు. ప్రతిరోజు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు న్యాయం చేయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండలో పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సీపీఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆరోపించారు. మతం పేరుతో దేశంలో రాజకీయాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుతు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రకటించిన పథకాలు పేరు గొప్ప ఊరు దిబ్బల ఉన్నాయని ఆచరనలో మాత్రం అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఈ రెండు పార్టీలను ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. పోలే వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంజయ్యనాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఎండీ.మైనద్దీన్, తూం బుచ్చిరెడ్డి, ఎస్.కనకాచారి, పీ.కేశవరెడ్డి, వెంకటయ్య వెంకటేశ్వర్ రెడ్డి, కుంభం జయరాములు, పాండురంగారెడ్డి, అచ్చయ్య, సుదర్శన్ రెడ్డి, ఎం.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులూ ఉండాలి

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జి.వీరారెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన గుండాల మండల కేంద్రంలో 260, 261, 262 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు, టాయిలెట్స్, విద్యుత్తు, మంచినీరు ఫర్నిచర్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు తాసిల్దార్ కార్యాలయంలో 6,7,8 దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జల కుమారి, అధికారులు ఉన్నారు.

కట్ల నాగమ్మ మృతి బాధాకరం

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కట్ల నాగమ్మ మృతి బాధాకరమని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలపరిధిలోని అనంతారంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కట్ల నాగార్జున సతీమణి కట్ల నాగమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం వారి స్వగృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, స్థానిక సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, మామిడి పరంధాములు, చిట్టెపు నారాయణరెడ్డి, దంతాల వెంకన్న, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హస్తంలో... బీసీల లొల్లి..!

- నాలుగు సీట్లు ఇవ్వాల్సిందే..!
- ఉమ్మడి జిల్లాలో సాధ్యమైనా..
- నేతల హామీతో గాంధీభవన్ ధర్నా విరమణ
- తర్జనభజన పడుతున్న అగ్ర నేతలు
- ఎవరికి ఎసరు పడుతుందోనని ఆందోళన



హస్తం పార్టీ టికెట్ ఖరారు చేసే సమయంలో బీసీల లొల్లి తారాస్థాయికి చేరింది. కచ్చితంగా టికెట్లు ఇవ్వాల్సిందేనని బీసీలు పట్టుబడుతుండడంతో కాంగ్రెస్ అగ్ర నేతలకు తలనొప్పిగా మారింది. తాజాగా శుక్రవారం హైదరాబాదులో స్టీరింగ్ కమిటీ సమావేశం జరుగుతుండగా గాంధీ భవన్ ధర్నాకు పిలుపునిచ్చారు. దీంతో తేరుకున్న అగ్ర నేతలు టికెట్లు కేటాయించే సమయంలో ధర్నాలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు కచ్చితంగా న్యాయం చేస్తామని నేతలు చెప్పడంతో గాంధీభవన్ ధర్నాను బీసీలు రద్దు చేసుకున్నారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

హస్తం పార్టీ టికెట్ ఖరారు చేసే సమయంలో బీసీల లొల్లి తారాస్థాయికి చేరింది. కచ్చితంగా టికెట్లు ఇవ్వాల్సిందేనని బీసీలు పట్టుబడుతుండడంతో కాంగ్రెస్ అగ్ర నేతలకు తలనొప్పిగా మారింది. ఎలాగైనా ఈసారి అధికారం చేతికించుకోవాలని హస్తం అగ్ర నేతలు భావిస్తుండగా బీసీల లొల్లి నేతల్లో ఆందోళన కలిగిస్తున్నది. గతంలో కాంగ్రెస్ అధిష్టానం ఒక పార్లమెంటు నియోజకవర్గం లో రెండు సీట్లను బీసీలకు కేటాయించాలని నిర్ణయం చేయగా దానిని తెలంగాణలో కచ్చితంగా అమలు చేయాలని పట్టుబడుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 17 పార్లమెంటు స్థానాలు ఉండగా 34 సీట్లు బీసీలకు ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఢిల్లీలో అగ్రనేతలను కలిసి సీటు కేటాల్సిందేనని కరాఖండిగా తేల్చి చెప్పారు. అక్కడ ధర్నా కూడా చేశారు. తాజాగా శుక్రవారం హైదరాబాదులో స్టీరింగ్ కమిటీ సమావేశం జరుగుతుండగా గాంధీ భవన్ ధర్నాకు పిలుపునిచ్చారు. దీంతో తేరుకున్న అగ్ర నేతలు టికెట్లు కేటాయించే సమయంలో ధర్నాలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు కచ్చితంగా న్యాయం చేస్తామని నేతలు చెప్పడంతో గాంధీభవన్ ధర్నాను బీసీలు రద్దు చేసుకున్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మాజీ పీసీసీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, జనగామ నేత పొన్నాల లక్ష్మయ్య శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో బీసీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్‌కు పెద్ద షాక్ తగిలింది.

నాలుగు సీట్లు సాధ్యమేనా...?

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. నల్గొండ భువనగిరి పార్లమెంటు స్థానాలు ఉండగా ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ తరపున ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్గొండ పార్లమెంట్ నుండి ఏడు నియోజకవర్గాలు భువనగిరి పార్లమెంట్ నుండి ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క పార్లమెంట్ పరిధిలో రెండు సీట్లు బీసీలు కేటాయించాలని ప్రధాన డిమాండ్ ఉన్నది. రెండు పార్లమెంటు పరిధిలో నాలుగు సీట్లు కేటాయించాలని బీసీలు పట్టుబడుతున్నారు. నల్గొండ పార్లమెంటు నుండి నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ ,సూర్యాపేట, కోదాడ ,హుజూర్‌నగర్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో దేవరకొండ ఎస్టీ రిజర్వేషన్ కాగా మిగిలిన ఆరు నియోజవర్గాలలో రెండు సీట్లు కేటాయించాలి. భువనగిరి నియోజకవర్గంలో భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగామ నియోజకవర్గాలు ఉన్నాయి.

మిర్యాలగూడ, ఆలేరు పైనే దృష్టి

నల్లగొండ పార్లమెంటు పరిధిలో రెడ్డి సామాజిక వర్గం నుండి నల్గొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి హుజూర్‌నగర్ నుండి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ నుండి పద్మావతి రెడ్డి, సూర్యాపేట నుండి దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, నాగార్జునసాగర్ నుండి కుందూరు జైవీర్ రెడ్డిలకు దాదాపు టికెట్ ఖరారు అయ్యాయి. కేవలం మిర్యాలగూడ నియోజవర్గం. గతంలో ఈ నియోజకవర్గంలో బీసీ జాతీయ నేత ఆర్ కృష్ణయ్యకు టికెట్ ఇచ్చారు. ఈ నియోజకవర్గమైన బీసీలు ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. ఈ నియోజకవర్గంలో నుండి సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు రఘువీరారెడ్డి ప్రధానంగా పోటీపడుతున్నారు. పొత్తులో భాగంగా వామపక్షాలు నుంచి సీపీఐ(ఎం) కోరుతున్నది. గతంలో టీడీపీ, కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా, మహాకూటమి తరుపున సీపీఐ(ఎం) కేటాయించారు. మిర్యాలగూడను బీసీలకు కేటాయించాలని బీసీ నేతలు ప్రధానంగా ఒత్తిడి చేస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో నకిరేకల్ తుంగతుర్తి ఎస్సీ రిజర్వేషన్ కాగా మిగిలిన నియోజవర్గాలలో భువనగిరి నుంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిట్టా బాలకృష్ణ, మునుగోడు నుంచి చలమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి రెడ్డి, పున్న కైలాష్‌నేత, ఆలేరు నుంచి బీర్ల ఐలయ్య, జనగామ నుంచి రెడ్డి సామాజిక వర్గానిక చెందిన నేత టికెట్ కోసం ఆశిస్తున్నారు. ఆలేరు తప్ప అన్ని నియోజకవర్గాల్లోనూ ఓసీ సామాజిక వర్గానికి అవకాశం ఉంది. దీంతో రెండు పార్లమెంట్ పరిధిలోని ఒక్కొక్క స్థానాన్ని మిర్యాలగూడ ఆలేరు బీసీలకు కేటాయించే అవకాశం లేకపోలేదు.

ఓటు హక్కు వినియోగించుకునేలా రక్షణ కల్పించాలి

- ఎన్నికల సంబంధిత చట్టాలపై అవగాహన ఉండాలి
- ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో సురక్షితంగా ఓటు హక్కును వినియోగించుకునేల రక్షణ కల్పించాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. ప్రతి ఒక్క అధికారికి ఎన్నికల నేరాల కింద వివిధ చట్టాలు, నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంబంధిత చట్టాలు ఉల్లంఘించిన వారిపై అనుసరించాల్సిన చట్టపరమైన నిబంధనల తెలియజేస్తూ, ప్రజా ప్రతినిధుల చట్టం, ఇండియన్ పీనల్ కోడ్, పోలీస్ యాక్ట్, సీఆర్‌పీసీ, ఇండియన్ ఆర్మ్స్ అక్ట్, ఎంవీ యాక్ట్, ఎక్సైజ్ చట్టం, నగదు స్వాధీనం సమయంలో తీసుకోవలసిన ప్రివెంటివే మేజెర్స్, పలు సెక్షన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా వ్యవస్థను సమాజానికి భంగం కలిగించేటటువంటి వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని, అలాంటి చర్యలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎన్నికల నేరాల ద్వారా జారీ చేయబడిన మోడల్ ప్రవర్తనా నియమావళి మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎలక్షన్ కమిషన్ అధికారి ఆదేశాల మేరకు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కే.హనుమంతరావు, ఎస్బీ డీఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, డీసీఆర్బీ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అవకాశం వచ్చింది ఏకమవుదాం

- 70 ఏండ్లలో ఏ ఒక్క బీసీని ఎదుగనియ్యలేదు
- బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజుయాదవ్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సందర్భం వచ్చింది, సమయం సమీపిస్తున్నది సకల జనులం, సబ్బండ వర్గాలం ఏకమవుదామని, నల్లగొండ నియోజకవర్గ రాజకీయ ముఖ చిత్రం మార్చుదామని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు యాదవ్ నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఒక ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గాన్ని ఆధిపత్య వర్గాలు 70 ఏండ్లు ఏలినా ఏ దళిత బహుజన వర్గాలను, అగ్రకుల పేదలను ఎమ్మెల్యేలుగా ఎదుగనీయలేదన్నారు. నామినేటెడ్ పదవులలో కూడా అవకాశాలు దక్కనియ్యలేదన్నారు. నల్లగొండ నియోజక వర్గం ఏ ఒక్కరి ఇద్దరు వ్యక్తులదో లేదా ఒక్కటి రెండు కులాల సొత్తో కాదన్నారు. మన వాటా మనకు దక్కడానికి పోరాడుదామన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మీ వస్తయని ఓట్ల కోసం ఆశపెడుతున్నారని, ఈ ఎన్నికలలో అన్ని బంధేనన్నారు. మనం ఎమ్మెల్యే ఐన తర్వాత అందరిని ఆదరిద్దమని, అందుకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు.

భవనానికి మరమ్మతులు చేయాలి

- పరిశీలించిన జిల్లాజడ్జి రాజగోపాల్

నవతెలంగాణ-కోదాడరూరల్



కోర్టుల అవసరాలకు సరిపడే విధంగా భవనానికి మరమ్మతులు చేయాలని జిల్లా జడ్జి రాజగోపాల్ అధికారులకు సూచించారు.శుక్రవారం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన కోర్టుల్లో పట్టణానికి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్ కోర్టులు మంజూరయ్యాయి. కాగా ఈ కోర్టుల ఏర్పాటుకు కోర్టు ఆవరణలో ఉన్న ఖాళీ భవనాన్ని జిల్లా జడ్జి రాజగోపాల్ పరిశీలించారు.కోర్టుల అవసరాలకు సరిపడే విధంగా భవనానికి మరమ్మతులు చేయాలని ఆర్అండ్‌బీ డీఈ పవన్ కుమార్‌కు సూచించారు.అనంతరం జడ్జీలు శ్యాంసుందర్ భవ్యల సమక్షంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.భవన మరమ్మతులు నాణ్యంగా త్వరితగతిన పూర్తి చేయించుకోవాలని, పనులు పూర్తికాగానే వెంటనే కోర్టులు ప్రారంభిస్తామన్నారు.పట్టణంలో న్యాయవ్యవస్థ బలోపేతానికి బార్ అసోసియేషన్ కృషి చేయాలని, జాతీయ రహదారిపై ఉన్న పట్టణానికి మరిన్ని కోర్టులు వచ్చే మంచి భవిష్యత్ ఉందన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున మాట్లాడుతూ భవన మరమ్మతులు ఆర్అండ్‌బీ అధికారుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేయిస్తామన్నారు. కోర్టుల ప్రారంభానికి సానుకూలత వ్యక్తం చేసిన జిల్లా జడ్జికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాదు శరత్‌బాబు, కోశాధికారి పాషా, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

16న సీఎం కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 16న నిర్వహించనున్న బీఆర్ఎస్ నియోజకవర్గ సభకు సీఎం కేసీఆర్ వస్తున్నందున శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు సూచనలు చేశారు. వాహనాలు నిలుపు స్థలము, నీటి సౌకర్యం పలు అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

పదవులు కాదు ప్రజా సంక్షేమమే ముఖ్యం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ కార్యకర్తలకు నేనున్నానని ధైర్యం కష్టపడి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక కేంద్రంలో వినోబాభావే నుండి భారీ ఎత్తున పాదయాత్ర ర్యాలీ నిర్వహించి ప్రజలు నిరంజనాలు పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.కార్యకర్తలతో ఉన్న అనుబంధం మరువలేనిదన్నారు. తొమ్మిదినరేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేదవాడు సంతోషంగా లేడని, ఈ ప్రభుత్వం అవినీతి పరులకి మాత్రమే కొమ్ముకాస్తుందని విమర్శించారు. అర్హులకి అందాల్సిన పథకాలన్నీ బీఆర్ఎస్ బంధువులకే చేరుతున్నాయన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం కనుమరుమైందని రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని రాబోయే రోజుల్లో ప్రజలే మీకు ఓట్ల ద్వారా సరైన గుణపాఠం చెప్తారన్నారు. నల్గొండ జిల్లాలోని 12 కు 12 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో చెరువులోని మట్టిని కూడా అక్రమంగా తరలించి కోట్లాది రూపాయలు సంపాదించి వందల ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారని అడ్డుకున్న కమిషనర్ కూడా బదిలీ చేయించారని విమర్శించారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కాసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హస్తం హవా మొదలయిందని అన్ని సర్వేలు మనకే అనుకూలంగా ఉన్నాయని సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలని ప్రతీ ఇంటికి వెళ్లి తెలియజేయాలని గ్రామ శాఖలకి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం జిల్లా నాయకులు తడాకా వెంకటేశం భారత లవ కుమార్ సామ మధుసూదన్ రెడ్డి సామ మోహన్ రెడ్డి మర్రి నర్సింహారెడ్డి రాఘవరెడ్డి భూపాల్ రెడ్డి గునిగంటి వెంకటేశం జగన్ రెడ్డి బండారు ప్రకాష్ రెడ్డి రమేష్ సురేపల్లిరాము పాల్గొన్నారు.

మహిళా మండలి భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

తిమ్మాపురం మహిళా మండలి సంఘ భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో,తహసీల్దార్ కార్యాలయాలలో మహిళలు తిమ్మాపురం గ్రామానికి చెందిన మహిళలు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మహిళా సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో 50 ఏండ్ల నుంచి రెండున్నర గుంటలలో మహిళాసంఘ భవనాన్ని నిర్మించారన్నారు. ఆ భవనంలో మహిళలకు సంబంధించిన విషయాలను మీటింగులను సమావేశాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ మధ్యకాలంలో కాస్త శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని గ్రామానికి చెందిన కొంతమంది కూల్చివేసి చదును చేశారు.ఆ భూమిని ఆక్రమించి ఇతరులు వాడుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అధికారులు పోలీసులు వెంటనే తగు చర్యలు తీసుకొని స్థలాన్ని మహిళా సంఘానికే ఉండే విధంగా చేయగలరని విజ్ఞప్తి చేశారు.ముందుగా గ్రామంలో కూల్చివేసిన స్థలం వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీలా చంద్రకళ, మాజీ సర్పంచ్ కందుల అనితాదేవి,జీడి మల్లమ్మ, ఇందిరమ్మ శ్రీరాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు



- నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శ్రీరాములు

నవతెలంగాణ-దేవరకొండ

ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని దేవరకొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించి, నిర్ణీత విధానంలో ఎన్నికలు నిర్వహించేలా అమలు చేస్తామన్నారు. ఎన్నికల ఏర్పాట్లు, కోడ్ అమలు తీరుపై శుక్రవారం నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు వివరాలు తెలిపారు.

నియోజకవర్గంలో ఎంతమంది ఓటర్లు, ఎన్ని పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు?

దేవరకొండ అసెంబ్లీ పరిధిలో2,41,467 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 1,22,161 మంది, స్త్రీలు1,19,291 మంది ,థర్డ్ జెండర్ 15 మంది ఓటర్లు ఉన్నారు. 308 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం .దేవరకొండ 55, చింతపల్లి 50, కొండమల్లేపల్లి 34, డిండి 50, నేరేడు గొమ్ము 21, చందంపేట 43, పీఏపల్లి 55, పోలింగ్ కేంద్రాలను గుర్తించాం.

నూతనంగా ఓటర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందా?

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నామినేషన్ పర్వానికి ఐదు రోజుల ముందు వరకు అంటే ఈనెల 31 వరకు ఫాం 6 ద్వారా ఓటరు నమోదు చేసుకోవచ్చు .ప్రస్తుతం ఉన్న జాబితాకు అనుబంధ జాబితాను ముద్రిస్తాం.

పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఏర్పాటు చేస్తున్నారు?

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో వికలాంగులకు, వృద్ధుల కోసం ర్యాంపులు, విద్యుత్తు, తాగునీరు, సరిపడా ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నాం. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు సందేహాలు ఉంటే సహాయం చేసేందుకుగాను' ఓటర్ అసిస్టెంట్ గ్రూపును' అందుబాటులో ఉంచుతున్నాం.

80 ఏండ్లు పైబడిన వారికి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఏ విధంగా కల్పిస్తారు?

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటి నుంచి ఓటు వేయాలనుకునే 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు, కోవిడ్ పాజిటివ్ అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఐచ్ఛికంగా నవంబర్ 8వ తేదీలోగా రిటర్నింగ్ అధికారికి అందేలా దరఖాస్తులు చేయాలి. వారికి బిఎల్‌ఓలతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తాం. ఒకసారి దరఖాస్తు చేసిన వారికి నేరుగా ఓటింగుకు వచ్చే అవకాశం లేదు. దరఖాస్తు చేసిన వారిని ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్‌గా గుర్తిస్తాం. అందుకే గందరగోళం లేకుండా ఆలోచించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేయాలి.

ఆన్‌లైన్‌లో నామినేషన్లు ఏ విధంగా దరఖాస్తు చేయాలి?

ఈసారి ప్రత్యేకించి ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు నామినేషన్ వేసుకునేలా ప్రత్యేకంగా యాప్' సువిధ డాట్ ఈసీఐ డాట్ జీవోవీ డాట్ ఇన్' అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్‌లో నిర్ణీత విధానంలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన తరువాత మూడు సెట్లను నేరుగా తీసుకువచ్చి, రిటర్నింగ్ అధికారికి నిర్ణీత డాక్యుమెంట్లతో సమర్పించాల్సి ఉంది.

వివాహాలు, ఇతర ఫంక్షన్ల సీజన్లో డబ్బులు తీసుకెళుతున్న వారిని ఇబ్బంది పెట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం రూ. 50 వేల కంటే ఎక్కువ ఒకరు తీసుకెళ్లేందుకు అవకాశం లేదు. నిర్ణీత ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. తనిఖీ బృందాలు అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఎవరు ఇబ్బంది పడకుండా ఎలక్ట్రానిక్ చెల్లింపులు మాత్రమే చేసుకోవాలి.

ఎన్నికల వ్యయం, విజిలెన్స్ పర్యవేక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు 4 బృందాలు ఏర్పాటు చేసి 24 గంటల పాటు పర్యవేక్షించేలా ఏర్పాటు చేశాం. దేవరకొండ- చింతపల్లి ఒక టీం, పీఏపల్లి- కొండమల్లేపల్లి మరో టీం, చందంపేట -నేరేడు గుమ్ము ఒక టీం, డిండికి మరో టీం ఏర్పాటు చేశాం. ఎఫ్ఎసి టీం, ఎంసీసీ, టీంఎస్ఎస్ టి, వీఎస్‌టి, వీడియో టీం, అకౌంటెంట్ టీంలను ఏర్పాటు చేశాం. కలెక్టర్ అనుమతి తరువాత వారి ఫోన్ నెంబర్లు అందరికీ అందుబాటులోకి తెస్తాం. ఎన్నికల సంబంధించిన సమస్యలు, ప్రలోభాలు, ఇతర అంశాలపై ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చు. సివిజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

నియోజకవర్గంలో ఎన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు?

గతంలో జరిగిన పోలింగ్ సరలీని బట్టి 87 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించాం.

మోడల్ పోలింగ్ కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేశారు?

నియోజకవర్గంలో దేవరకొండ 89వ పోలింగ్ కేంద్రం, చింతపల్లి 35వ పోలింగ్ కేంద్రం, కొండమల్లేపల్లి 135వ పోలింగ్ కేంద్రం, పీఏ పల్లి 272 వ పోలింగ్ కేంద్రం, డిండిలో 144 పోలింగ్ కేంద్రం, మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశాం, కొండమల్లేపల్లిలో 111 యూత్ పోలింగ్ కేంద్రంగా, దేవరకొండలో 88 పోలింగ్ కేంద్రం దివ్యాంగ, మరో 5 మహిళల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం.

ఓటర్లు పోల్ చిట్టి తో పాటుగా ఎలాంటి గుర్తింపు పత్రాలు తీసుకురావాలి?

ఎన్నికల తేదీకి ఐదు రోజుల ముందుగా బీఎల్‌ఓలు పోలింగ్ చిట్టిలను ఓటర్లకు అందించేలా ఏర్పాటు చేస్తాం. ఓటరు గుర్తింపు కార్డులు లేని వారు ఎన్నికల కమిషన్ సూచించిన 12 పత్రాలలో ఏదో ఒకటి తీసుకొని రావలసి ఉంటుంది. పోలింగ్ చీటీ ఒక్కటే తీసుకొని వస్తే ఓటు వేసేందుకు అవకాశం ఉండదు.

బీఎల్ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐయూ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-త్రిపురారం

నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బీఎల్ఎఫ్ బలపరిచిన ఎం సీపీఐయూ అభ్యర్థి పోతుగంటి కాశిని గెలిపించాలని శుక్రవారం త్రిపురారం నుండి హాలియా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపురారంలో బైక్ ర్యాలీ ప్రారంభిస్తూ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సుదీర్ఘ సమిష్టి పోరాటాల వలన త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పాతిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నజీర్ , మట్టయ్య ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు, బిఎల్ఎఫ్ నాయకులు గోపి మోహన్ నాయక్, కిరణ్ భరత్, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-చండూరు

రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టీడీపీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల గుండెలో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, కార్యనిర్వాహ కార్యదర్శి గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, ఏర్పుల సుదర్శన్, దోమల వెంకటయ్య, మొగుదాల పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ నాదే

దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ తనకే దక్కుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం కట్టంగూరు మండలం భాస్కర్లపై గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై ఐదేళ్ల రాజకీయ పరిణామాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, నాయకులు కిరణ్, కత్తుల చంద్రశేఖర్, గాదెపాక నరేష్ , కత్తుల రాజశేఖర్, ఆకారపు పరుశురాం, కత్తుల సందీప్, కత్తుల శంకర్, బండారు గణేష్, కత్తుల హరికృష్ణ, గాదెపాక యుగేందర్ పాల్గొన్నారు.

డాన్‌బోస్కో కళాశాలలో ఉచిత స్పోర్ట్స్ క్యాంపు

నవతెలంగాణ-చండూరు



స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఉచిత స్పోర్ట్స్ క్యాంపు, ఈనెల 13 శుక్రవారం నుండి 23 వరకు ఉచిత స్పోర్ట్స్ క్యాంపు దసరా సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ బాల శౌరిరెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసక్తి గల విద్యార్థులు, 7659061745, 9704604804, 9440950829, ఫోన్ నెంబర్లలో తమ పేర్లను నమోదు చేసుకోగలరని, కోరారు. విద్యార్థులకు యువకులకు, కరాటే, వాలీబాల్, బాస్కెట్బాల్, క్రికెట్, కరాటే, రైఫిల్, టైక్వాండో, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్, త్రో బాల్, ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, యోగ, గేమ్స్ నందు, నిపుణులైన కోచులచే, కోచింగ్, ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని చండూరు మండల ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట అధ్యాపకులు వినోద్‌కుమార్, కృష్ణయ్య, మహమూద్‌చారి, తదితరులు ఉన్నారు.

ఓట్లు తొలగించిన బీఎల్ఓపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నెవిళ్లగూడెం గ్రామానికి చెందిన సుమారు పదిమంది బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాలలో జీవిస్తుండగా వారి ఓట్లను బీఎల్ఓ వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఓటర్ జాబితా నుండి తొలగించి వేశారని బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్‌గౌడ్ ఆరోపించారు. ఓటర్ లిస్ట్ నుండి ఓటర్లను తొలగించిన బీఎల్ఓను విధుల నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటరు అనుమతి లేకుండా , ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఓటు హక్కును ఎలా తొలగిస్తారని, ఓటు హక్కును తొలగించడం అంటే ప్రజాస్వామ్యబద్ధంగా వారి హక్కులను హరించడమేనని మహేష్ గౌడ్ అన్నారు. డబుల్ ఓటు ఉన్నంత మాత్రాన, ఒకే చోట ఓటు ఉన్న ఓటరు అనుమతి లేకుండా ఓటర్ జాబితా నుండి ఓటు హక్కును తొలగించే అధికారం ఏ ఒక్కరికీ లేదని అలా తొలగించినట్లయితే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషన్ అధికారులు చెప్పినట్టు ఆయన తెలియజేశారు. ఓటర్ జాబితా నుండి తొలగించిన ఓట్లను వెంటనే చేర్చి శాసనసభ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, లేదంటే బీఎల్ఓపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-మునుగోడు

ఈనెల 26న మునుగోడు మండలంలో నిర్వహించే సీఎం సభ స్థలంను మునుగోడు నుండి చౌటుప్పల్‌కు వెళ్లే రహదారిలో అణువుగా ఉన్న స్థలమును నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. సభకు వచ్చే వాహనాలను పార్కింగ్, సభకు వచ్చిన ప్రజల ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా సీఐ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు కు పలు సూచనలు చేశారు.

ఓగోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మెయిల్ సెంటర్‌లో క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించుటకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీప్తి, నాగలక్ష్మి వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ వీ. నరసింహచారి, టీబీ సూపర్వైజర్ వై. రామకృష్ణ, జీ.కరుణాకర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అద్భుతంగా ఆడి పాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్. లవేందర్ రెడ్డి, డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి, డాక్టర్ నాగుల వేణు, ఈ.యాదగిరిరెడ్డి, వెంకటరెడ్డి, శివరాణి, డాక్టర్ ఎస్.దీపిక, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ వీవీ.



మిర్యాలగూడ

సుబ్బారావు, డాక్టర్ వీ. శ్రీధర్, డాక్టర్ ఎ.దుర్గా ప్రసాద్, కె. మల్లేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ చుట్టూ చేరి కోలాటాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పండుగను గుర్తించే ఏకైక ప్రాంతం తెలంగాణ..బతుకమ్మలో స్త్రీల హక్కులు ఉంటాయన్నారు. సాంప్రదాయ వస్త్రధారణలతో ఉన్న వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, హరికృష్ణ, శ్రీనివాస్‌చారి, నాగయ్య, రాజారాం జ్యోతి, సంధ్య, స్వప్న, రజిత ప్రవీణ్, మహేష్, యాదగిరి, సంతోష్, వెంకట్, శ్రీనివాసచారి, సాదియా తదితరులు పాల్గొన్నారు.

కేఎన్ఎం కళాశాలలో కలశ యాత్ర, బతుకమ్మ సంబురాలు

పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, ఉమెన్ ఎంపవర్మెంట్, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కలశ యాత్ర, బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన "మేరీ మాటి మేరా దేశ్"లో భాగంగా కలశ యాత్ర, బతుకమ్మ సంబరాలు ద్వారా అలరించారు. భారత్ ప్రభుత్వం నిర్మించే అమరవీరుల స్థూపం కోసం మట్టిని, బియ్యాను సేకరించారు. అనంతరం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ బతుకమ్మలు



నల్లగొండ కలెక్టరేట్

పేర్చి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా జరిగిన కోలాటంతో సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ అండ్ కల్చరల్ కమిటీ కన్వీనర్ ఈ.రామిరెడ్డి, ఆకాడమిక్ కో ఆర్డినేటర్ టీ.వేంకట రమణ, ఉమెన్ ఎంపవర్ కమిటీ కన్వీనర్ సునంద, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని డీఏవీ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్కో సీఈ వి.మంగేష్ కుమార్, ఎస్ఈ బీ.రఘురాం పాల్గొన్నారు. అనంతరం జెన్కో సీఈ మంగేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూపుల వారీగా బతుకమ్మ నృత్య పోటీలనునిర్వహించారు బతుకమ్మ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని టీఎస్ జెన్కో సీఈ అభినందించారు. అనంతరం రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి పిల్లలు, పెద్దలు అందరూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆనందంగా ఆడీ పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.బల్దాజార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : నల్లగొండ పట్టణంలోని నీలగిరి జూనియర్, డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మారం నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రంగురంగు పూలను తీసుకువచ్చి బతుకమ్మను అందంగా పేర్చి ఆడి పాడి బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారని కొనియాడారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలియజేస్తుందని పేర్కొన్నారు.పూలను పూజించే సంస్కృతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణవేణి, శిరీష, పద్మావతి, దుర్గాభవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు అశోక్ కుమార్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాళీ మద్యం సీసాలను తరలిస్తున్న పంచాయతీ ట్రాక్టర్

నవతెలంగాణ-చింతపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో గ్రామపంచాయతీకి తడి చెత్త, పొడి చెత్త సేకరించుటకు ఒక ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి చెత్తను డంపింగ్ యార్డ్‌లో డంపు చేస్తారు. కానీ బొత్వతండా సర్పంచ్‌కి అనుకూలంగా ఉన్న వెంకటంపేట గేటు వద్ద హోటల్ యజమాని బెల్ట్ షాపు నిర్వహిస్తున్నప్పటికీ నిర్వాహకుడు బెల్ట్ షాప్‌లో ఉన్న ఖాళీ మద్యం బాటిల్లను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో తరలిస్తున్నాడు. గతంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సర్పంచ్ ప్రయివేటు పనులకు ఉపయోగిస్తున్నాడని బొత్వతండా ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్య తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఎలక్షన్ అధికారి నియమ నిబంధనల మేరకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని అధికారులు ఆదేశించినప్పటికీ ఆదేశాలు బేకాతర్ చేస్తున్నారని అక్కడి తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాప్ నిర్వహించే, నిర్వాహకుని, సర్పంచ్‌పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పలువురు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డుకు చెందిన సింగం లింగయ్య, పదో వార్డుకు చెందిన కందాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇరు మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

హార్ట్ ఎటాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతపల్లి



హార్ట్ ఎటాక్‌తో దివ్యాంగుడు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామపంచాయతీకి చెందిన గాధగోని మహేష్‌గౌడ్(28) అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆయన మృతి వికలాంగుల హక్కుల పోరాట సమితికి తీరని లోటు అని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన కుటుంబానికి ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో క్రియాశీలకంగా ఉండేవారని ఎంపీపీ కొండూరు భవాని పవన్, కాంగ్రెస్ నాయకులు ఖలీల్ వారి కుటుంబానికి ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపారు.

విద్యాభివృద్ధికి లింగయ్య కృషి

నవతెలంగాణ-కట్టంగూర్

జ్యోతిరావు పూలే బాటలో విద్యాభివృద్ధికి శ్రమించిన కృషీవలుడు, చెర్వు అన్నారం మాజీ ఎంపీటీసీ మందుల లింగయ్య అని హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యాసాగర్ కొనియాడారు. మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో శుక్రవారం మందుల లింగయ్య 19 వర్ధంతి సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. తొంభయ్యోవ దశకంలో జిల్లాలో జరిగిన సాక్షరతా ఉద్యమంలో మందుల లింగయ్య చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేశారు. చెర్వుఅన్నారం, తేలువారిగూడెం, గార్లబాయి గూడెం, తొట్లవారి గూడెంతో పాటు మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో రాత్రి పూట బడులు నడిపించడంలో కీలకంగా పనిచేశాడన్నారు. చెర్వుఅన్నారంలో అయితే తన ఇంటినే రాత్రిపూట బడిగా మార్చి స్వయంగా వయోజనులకు చదువు చెప్పాడని తెలిపారు. పట్టుబట్టి అన్నారం గ్రామానికి హైస్కూల్ తీసుకొచ్చాడని, సరిపడా టీచర్లను, తరగతి గదులను ఏర్పాటు చేయించడంలో ఎనలేని కృషి చేశాడన్నారు. మందుల లింగయ్య స్ఫూర్తితో పేద కుటుంబాల పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాద శివశంకర్, నాయకులు శాంతికుమార్, గద్దపాటి సుధాకర్, మర్రి మధు, వార్డు మెంబర్ పొన్న శ్రీను, సురారపు శేఖర్, నరేష్, వేణు, రెడ్డిమల్ల రాములు, రాజయ్య, వెంకన్న, రమణ, విజయ, కవిత పాల్గొన్నారు.

భూకుంభకోణంపై కొనసాగుతున్న విచారణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవో 58, 59 కింద ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకునేందుకు న్యాయం, ధర్మాన్ని కాపాడే నాల్గో స్తంభాన్ని అడ్డుపెట్టుకొని కొందరు ఆ ముసుగులో అధికారులను తప్పు దోవ పట్టించి, తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అప్పనంగా స్థలాలను ఆక్రమించుకున్నారు. ఇదే విషయమై గురువారం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు జిల్లా కలెక్టర్ కర్ణన్‌ను, అదనపు కలెక్టర్ శ్రీనివాసు ను కలిసి ఎంక్వయిరీ చేసి బాధ్యులపై చట్టరీ చర్చలు తీసుకోవాలని, అక్రమ పట్టాలను రద్దు చేయాలని కోరారు.ఈ విషయంపై స్పందించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్‌లోని సూపరింటెండెంట్ స్థాయి అధికారితో పాటు మరో ఇద్దరు అధికారులను నియమించారు.కాగా శుక్రవారం ఆ ముగ్గురు అధికారులు పట్టణంలోని గొల్లగూడలోగల సర్వే నెంబర్ 370, 371 లో గల స్థలాల వద్దకు వెళ్లి ఎంక్వయిరీ చేయడంతో పాటు నేరుగా నల్లగొండ మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని రికార్డులను కూడా పరిశీలించారు. 9 ఇంటి నెంబర్లపై ఫోకస్ పెట్టిన రెవెన్యూ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించగా7 ఇంటి నెంబర్లు ఎక్కడా కూడా కనిపించలేదని, రెండు ఇంటి నెంబర్లు మాత్రమే రికార్డుల్లో ఉన్నాయని ఆ ఇంటి నెంబర్లు కూడా వేరే కాలనీకి చెందిన ఇంటి నెంబర్లుగా గుర్తించామన్నారు. మిగతా 7 ఇంటి నెంబర్లు మాత్రం భూకబ్జా చేసిన వ్యక్తులే సృష్టించి ఉంటారని మున్సిపల్ శాఖకు చెందిన కొందరు అధికారులు పేర్కొంటున్నారు. ఇదే విషయంపై ఒకటి, రెండు రోజుల్లో పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేస్తే నిజాలు తేలే అవకాశం ఉంటుందని, అక్రమంగా పట్టా చేయించుకున్న స్థలాలను రద్దు చేసే అవకాశమే ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

యాదవసంఘం బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మన్నెం వేణుయాదవ్‌ను శుక్రవారం యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగుల నాగార్జునయాదవ్‌గా నియమించారు.ఈసందర్భంగా మన్నెం వేణుయాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు నాగార్జునయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు గడ్డం నారాయణయాదవ్, జక్కుల నరేందర్‌యాదవ్, ఎలావుల శివశంకర్ యాదవ్, పగిడి వీర నాగరాజుయాదవ్, జంగిలి నవీన్‌యాదవ్, మన్నెం నవీన్‌యాదవ్, కోడి నవీన్‌యాదవ్, యాదవ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 15,16,17వతేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 5వ రాష్ట్ర విద్యా విజ్ఞానిక(రజతోత్సవ) మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందభాస్కర్ కోరారు.శుక్రవారం మండలంలోని గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.సోమయ్య, రామారావు, లక్ష్మణ్‌నాయక్, ఎం.స్వరూప,బి.మహేష్, జి.నరేష్, , మండల అధ్యక్షులు గుడిపాటినరేష్, సీనియర్ నాయకులు జి.వెంకటేశ్వర్లు, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చండూరు

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ను నిరసిస్తూ శుక్రవారం స్థానిక చౌరస్తాలో టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-దేవరకొండ

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపాథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు . ఈ క్రమంలో దేవరకొండ పోలీసులు శుక్రవారం జరిపిన వాహనాల తనిఖీ లో రూ. 5 లక్షలు నగదు పట్టుకున్నట్లు దేవరకొండ ఎస్ హెచ్ ఓ నాగభూషణరావు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం, మన్నె వారి పల్లి గ్రామానికి చెందిన జక్కుల ఆంజనేయులు ఏపీ 24 టీ బి 9675 డీసీఎం వాహనంలో గుంటూరు జిల్లా నుండి మన్నె వారి పల్లి గ్రామానికి వెళుతుండగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద తనిఖీలు నగదు పట్టు పడినట్లు తెలిపారు. పత్తి వ్యాపారం చేసే ఆంజనేయులు సరైన ధ్రువపత్రాలు చూపనందున సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

కిరాణా షాపులో మద్యం పట్టివేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్నికల నియమావళిలో భాగంగా గురువారం రాత్రి చిట్యాల పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వనిపాకల రోడ్డులో గల లక్ష్మీ తిరుపతమ్మ కిరాణం షాప్‌లో మద్యము నిల్వ ఉంచి అమ్ముతున్నారని సమాచారంతో తనిఖీ నిర్వహించగా 13770 విలువ గల మద్యం పట్టు పడగా కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

ఢిల్లీని వీడని ఆర్డీఆర్

- హుటాహుటిన ఢిల్లీకి వెళ్లిన పటేల్
- జాబితాపై ఉత్కంఠ

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీమంత్రి, టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. టిక్కెట్ కన్ఫామ్ అయిన తర్వాతే ఆయన సూర్యాపేటకు వచ్చే అవకాశం ఉంది.కాగా శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ అభ్యర్థుల తుది ఎంపిక కోసం స్క్రీనింగ్ కమిటీ సమావేశం ప్రారంభమైంది.కమిటీ చైర్మెన్ మురళీధర్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో 119 నియోజకవర్గలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు కసరత్తులు సాగుతున్నాయి. ఇప్పటికే ఫైనల్ చేసిన 72 మంది అభ్యర్థుల లిస్టుతో పాటు మరికొన్ని సెగ్మెంట్లకు అభ్యర్థుల వడపోత కు శ్రీకారం చుట్టారు.దాదాపు వంద నియోజకవర్గాలకు సింగల్ నేమ్‌తో జాబితా తయారు చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే 70 స్థానాలకు పైగా ఫస్ట్ లిస్టును ప్రకటించేందుకు స్క్రీనింగ్ కమిటీ సమాయత్తం అవుతుంది. ఇందులో భాగంగా రూపొందించిన జాబితాను సాయంత్రం కేంద్ర ఎలక్షన్ కమిటీ పరిశీలించనున్నది. అనంతరం ఏఐసీసీకి, అటు నుండి రాష్ట్ర పార్టీకి లిస్టు పంపించనున్నారు.ఏఐసీసీ, టీపీసీసీ సమన్వయంతో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించనున్నారు. మరోవైపు స్క్రీనింగ్ కమిటీ మీటింగ్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతల చుట్టూ టికెట్ల కోసం తిరుగుతున్నారు.ఈ క్రమంలో సూర్యాపేట సెగ్మెంట్ చూస్తే మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గత కొన్ని రోజుల నుంచి ఢిల్లీ ని వీడడం లేదు. జాబితా ఫైనల్ అయిన తర్వాతే దామన్న సూర్యాపేట కు వచ్చేటట్లు కనిపిస్తుంది. కరడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పేరుగాంచిన దామన్న కు ఇలాంటి పరిస్థితులు రావడం పట్ల ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా ఒక సమయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆనాటి సీనియర్లు సర్దార్ చకిలం శ్రీనివాస్ రావు,కింగ్ మేకర్ ఉప్పునూతల పురుషోత్తంరెడ్డిలను ఢీకొట్టి తన ప్రాబల్యాన్ని చాటుకున్నారు.ఇదిగాక ఆ రోజుల్లో పురుషోత్తంరెడ్డితో పాటు ఆనాటి ఎమ్మెల్యేలను ఎదురించి జెడ్పీటీసీల మద్దతుతో తన వర్గానికి చెందిన ప్రసన్న రత్నాకర్ జెడ్పీ చైర్మెన్‌చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టైగర్‌గా ఏకఛత్రాధిపత్యం వహించారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే గా ఉంటూ కూడా ఆ రోజుల్లో దోసపాటి గోపాల్ సూర్యాపేట ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలకు అన్యాయం జరిగిందని అనర్హులుకు బి ఫామ్ ఇచ్చారని గుర్తించిన దామన్న ఆ నాటి డీసీసీ అధ్యక్షుడు రాగ్యానాయక్‌ను ఎదురించి ఆయూబ్‌ఖాన్,వెంపటి సురేష్‌లకు 'ఏ ఫామ్' తీసుకొచ్చి సంచలనం సృష్టించారు. తుంగతుర్తి టికెట్ కూడా దామన్న గ్రీన్‌సిగ్నల్ ఇస్తేనే టిక్కెట్ అనౌన్స్ చేస్తారనేది బహిరంగ రహస్యమే.ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పని చేసిన దామన్న ప్రస్తుతం తన టికెట్ కోసం ఢిల్లీలో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.తన కంటే వెనుక బెంచీలో ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజుర్‌నగర్,కోదాడ టికెట్లు పొందుతుండగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం టిక్కెట్ నడుచుకుంటూ తన ఇంటికి వస్తుందని చెప్పడం ఇక జానారెడ్డి నాగార్జునసాగర్, మిర్యాలగూడ టికెట్లు అడగడంతో పాటు అందరూ కోరుకుంటే తాను సీఎం అవుతానని చెబుతూ వస్తున్నారు.మరి వీరికంటే ముందు వచ్చిన దామోదర్‌రెడ్డికి మాత్రం టికెట్ కష్టాలు రావడం గమనార్హం. కాగా కేంద్ర ఎలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉండడంతో టికెట్ విషయంలో దామన్న ఆశలు సజీవంగా ఉన్నాయి.ఇక పోతే దామన్నకు 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుతం ఇప్పుడు కూడా టికెట్ విషయంలో గట్టి పోటీ ఇస్తున్న రేవంత్‌రెడ్డి ఫ్రెండ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తగ్గేదెలే అంటూ విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.ఇదిగాక ఆల్రెడీ తనకు టిక్కెట్ ఫైనల్ అయ్యిందనే 100 శాతం భరోసాతో పటేల్ వున్నారు. ఈ క్రమంలో ఆయన శుక్రవారం హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు.ఈ పరిణామాల నేపథ్యంలో టికెట్ ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ జిల్లాలో నెలకొంది.

'నిరుపేదలకు భరోసా జీఆర్‌ఆర్ ఫౌండేషన్'

నవతెలంగాణ-నిడమనూరు



నిరుపేదలకు భరోసాగా జీఆర్‌ఆర్ ఫౌడేషన్ అని బీఆర్‌ఎస్ రాష్ట నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గుర్వయ్య యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. పేద ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా భరోసా ఇచ్చిన రవీందర్‌రెడ్డి ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్‌ఆర్ ఫౌండేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సిరిగిరి రాజశేఖర్‌రెడ్డి, పంగ శ్రీనుయాదవ్, సందీప్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సమరం, బొల్లం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ.26వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీ ఫార్మసీ సీటు సాధించి ఫీజు కట్ట లేక ఇబ్బంది పడుతున్న మిర్యాలగూడ శాంతి నగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థి కోడి శివరాంకు పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపోలు పరమేష్ దాతల ద్వారా సేకరించిన రూ.26వేలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఫార్మసీ కాలేజ్‌లో సీటు సాధించి తగిన డబ్బు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు ఫీజు డబ్బులు సమకూర్చాలని శివరాం కోరగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు బంధువుల సహకారంతో సేకరించి తనకు అందజేసినట్లు తెలిపారు. తనకు సహకరించడానికి దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని తన చదువు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్టూనిస్ట్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వడ్డేపల్లి వెంకటేష్, విశ్రాంత ఉద్యోగి లక్ష్మీనారాయణ, చిట్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యవిద్యామందిర్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పూల పండగ బతుకమ్మ సంబురాలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చప్పట్లతో లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో విద్యార్థులు హోరెత్తించారు.ఈ సందర్భంగా



పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు తనిఖీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్నికల నియమావళిలో భాగంగా శుక్రవారం సాయంత్రం చిట్యాల రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ లు తనిఖీ నిర్వహిస్తుండగా %ఖూ 07 ఖవీ% 0485 హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఎలాంటి ఆధారాలు లేకుండా 1,90,000 గంగవరపు జకరయ్య వయసు 50 సంవత్సరాలు దొరికినవి వీటిని సీజ్ చేసినట్లు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా రాజు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నకిరేకల్ పట్టణానికి చెందిన గుణగంటి రాజు నియమితులయ్యారు. శుక్రవారం నియామక పత్రాన్ని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఓబీసీ సెల్‌ను పటిష్టం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాజు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-చండూర్

అక్రమంగా నిల్వ ఉన్న మద్యం పట్టుబడిన సంఘటన శుక్రవారం మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ కుమార్ తెలిపిన విరవల ప్రకారం జనరల్ ఎలక్షన్ లో భాగంగా తనిఖీ చేయగా అదే గ్రామంలో ఓ కిరాణం షాపులో ఎన్నికల నియమాలి ప్రకారం విరుద్ధంగా అమ్ముతుండడంతో సుమారు 23.450 లీటర్ల మద్యం పెట్టుకున్నట్లు, రూ.11,982 విలువ ఉన్నట్లు, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికలకు విరుద్ధంగా మద్యం విక్రయించినట్లయితే వారికి కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు.